నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

మంగళవారం | నవంబర్ 5, 2024 | www.navatelangana.com

సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభం



నవతెలంగాణ-నర్సంపేట

సీసీఐ ఆధ్వర్యంలో సీసీఐ కొనుగోళ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రారంభించారు. సోమవారం పట్టణంలోని ద్వారకపేట లోని ఉమామహేశ్వర జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోళ్లను ప్రారంభించి మాట్లాడారు. రైతులుఇకపై పత్తి దిగుబడులను సీసీఐ మద్దతు ధర కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఉన్నత శ్రేణికార్యదర్శి గుగులోతు రెడ్డినాయక్ పాల్గొన్నారు.

నకిలీ మందులతో మోసపోయామని

ఫర్టిలైజర్ షాప్ ముందు రైతుల ఆందోళన

- నష్టపరిహారం చెల్లించాలని యజమాని కాళ్లపై పడిన రైతు



నవతెలంగాణ-నల్లబెల్లి

నకిలీ పురుగు మందులతో మిరపతోట పంట నష్టపోయామని మండల కేంద్రంలోని ఫర్టిలైజర్‌షాప్ ముందు సోమవారం రైతులు ఆందోళన చేసిన సంఘటన జరిగింది. దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముగ్ధం యుగేందర్ తను సాగుచేస్తున్న రెండు ఎకరాల మిరప తోటకు పురుగుల మందులను నల్లబెల్లి మండల కేంద్రంలోని ఖాజా మైనుద్దీన్ ఫర్టిలైజర్ షాపులో కొనుగోలు చేసి తోటకు పిచికారి చేయగా వారం రోజులలో తోట మొత్తం ఎండు దశకు రావడంతో రైతు ఆందోళన చెంది సదరు షాపు యజమానికి తెలుపగా పంటను పరిశీలించి సంబంధిత కంపెనీ ప్రతినిధులను రప్పించి పంటనష్టం లేకుండా చూస్తానని రైతుకు తెలిపాడు. కానీ 15 రోజులు గడుస్తున్నా దాటవేత ధోరణి అవలంభిస్తుండడంతో సోమవారం షాప్ వద్దకు వచ్చిన యుగంధర్ యజమాని కాళ్లపై పడి న్యాయం చేయాలని వేడుకున్నాడు. అయినప్పటికీ యజమాని స్పందించకపోవడంతో షాప్ ముందు రైతులతో ఆందోళన నిర్వహించారు.

విషయం తెలుసుకున్న ఎస్సై ప్రశాంత్ బాబు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సీఐ కార్యాలయానికి షాప్ యజమాని, రైతులు వెళ్లండి న్యాయం జరుగుతుందని రైతులకు సూచించారు.

రైతును రాజును చేయడమే లక్ష్యంగా సీఎం కృషి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-పర్వతగిరి

రైతును రాజును చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో నిరంతరం కృషిచేస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పర్వతగిరి, ముంజాలకుంట తండా, పర్వతగిరి దౌలత్‌నగర్, ఏనుగల్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. రైతుల బాగు కోసం నిరంతరం కృషిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500లు బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులకు నాడు రూ.1లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదేనని, దేశానికే అన్నం పెట్టే ధాన్యాగారంగా తెలంగాణ మారుతుందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం గ్రామం లోని పలు సమ్యాసల అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు మాసాని సువర్ణ, మాజీ ఎంపీటీసీ మహేంద్ర,నాయకురాలు తొర్రిపద్మ, తహసిల్దార్ టి.వెంకట స్వామి, ఏపీఎం టి.కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్‌హెచ్‌జీ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఖుర్షీద్ అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సోమవారం వారి నివాసానికి స్వయంగా వెళ్లి ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన రూ.44వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై రైతులు, నాయకుల మధ్య ఘర్షణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడలో సోమవారం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతు వేదిక వద్ద ప్రారంభించడానికి ముందు స్థానిక రైతులు, కొంతమంది కాంగ్రెస్ నాయకులు కొనుగోలు కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేస్తే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఇందులోకి రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి పోయాలంటే అవస్థలు పడతారని,రోడ్లపై ధాన్యం పోయడం మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని లారీలు రావాలన్నా ఇబ్బందిగా ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అక్కడే ఉన్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఇక్కడే బాగుంటుందని, మీకేం తెలుసని వారిని వారించే ప్రయత్నం చేయగా ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. దీంతో పోలీసులు, ఎమ్మెల్యే వారికి నచ్చజెప్పి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కల్లెడ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిని, ఇందిరమ్మ ఇండ్ల కమిటీని సైతం మార్చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఎమ్మెల్యేకు దీనిపై ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు సైదులు, దుర్గేష్, కారుపోతుల శ్రీనివాస్, సూరినేని విజయ్, రాజేశ్వరరావు చెప్పారు. పర్వతగిరికి చెందిన కాంగ్రెస్ నేత, కొంతమంది కల్లెడ కాంగ్రెస్ నాయకులు చేసే తప్పుల వలన పార్టీకి నష్టం కలుగుతుందని చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు.

పత్తిరైతులకు ప్రభుత్వం మద్దతు ధర : ఎమ్మెల్యే మాధవరెడ్డి



నవతెలంగాణ-నెక్కొండ

రైతులు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం సీసీఐ కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర కల్పిస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మార్కెట్ కమిటీ పరిధిలో నిభవాని కాటన్ జిన్నింగ్‌మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తేమ లేకుండా నాణ్యమైన పత్తి రకంకు కొనుగోలు కేంద్రం గరిష్ట మద్దతు ధర చెల్లిస్తారన్నారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గంట దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఉపాల శ్రీనివాస్, ఉపసంచాలకులు పద్మావతి, డీఎంఓ సురేఖ, సీపీఓసుశీల్, తహసిల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్లు దొడ్డవిజయ్, మహిపాల్‌రెడ్డి, రమేష్‌యాదవ్,కొమురయ్య, సోమయ్య, నైజాం, మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనస్‌రావు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద





నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం సమర్పిం చిన దరఖాస్తుల్లో ఎక్కువ మొత్తం పెండింగ్‌లోఉన్న దరఖాస్తుల ను త్వరగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించుటకు వీలుకాని దరఖాస్తులను దర ఖాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని అ న్నారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ లేకుం డా చూడాలన్నారు. ప్రజావాణికి మొత్తం దరఖాస్తు లు 87 రాగా అందులో ఎక్కువగా రెవెన్యూ సమస్య లపై 34, కలెక్టరేట్ సంబంధించిన సమస్యలపై 10, డీఆర్డీఓ 8, జీడబ్ల్యూఎంసీ 9 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తు లు ప్రజల వచ్చాయని నుండి వాటిని వారం రోజుల వ్యవధిలో పూర్తిచేయాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ, ఇంచార్జీ అడిషనల్ కలెక్టర్ వరంగల్ విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డీఆర్డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ కౌసల్యదేవి, జెడ్పీసీఈఓ రాంరెడ్డి పాల్గొన్నారు.

జీడబ్ల్యూఎంసీ ప్రజావాణిలో...

వరంగల్ మహా నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ప్రజల నుండి పలు సమస్యలపై వినతి పత్రాలు అదనపు కమీషనర్ జోనా ఇతర విభాగాల అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 10,హెల్త్, సానిటేషన్ 6, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 5, టౌన్ ప్లానింగ్ 24, మంచినీటి సరఫరా 1, మొత్తం 46 వినతులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజిరెడ్డి, హెచ్‌ఓ రమేష్, బయలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం,ఇన్చార్జి సీపీ రవీంద్ర, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్,టీఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జవాన్‌ల చేతివాటంతో బల్దియా ఆదాయానికి భారీ గండి

- లైసెన్స్‌లు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న దుకాణాలు
- కొరవడిన శానిటేషన్ అధికారుల పర్యవేక్షణ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో విచ్చలవిడిగా దుకాణాలు, గోదాంలు వెలుస్తున్నాయి. సంబంధించిన శానిటేషన్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. అందువల్ల దుకాణాల యాజమాన్యం ట్రేడ్ లైసెన్స్ లేకుండా దుకాణాలు,గోడనులకు కూడా ట్రేడ్ లైసెన్స్ తీసుకుంటేనే వారి సరుకులు భద్రపరచుకోవాలి. ట్రేడ్‌లైసెన్స్ లేకుండానే హంటర్ రోడ్డు పరిధిలో బేకరీలు, మార్బుల్స్, కాజీపేట ప్రాంతంలో కొన్ని బిర్యానీ హోటల్స్, ఇండస్ట్రియల్ ములుగురోడ్డు ప్రాంతంలో ఇటుకల తయారీ, బట్టల గోదాంలు, నోటుబుక్కుల గోదాంలు, పేపర్ ప్లేట్స్, ప్లాస్టిక్ గ్లాసులు, ఏనుమాముల,గొర్రెకుంట వంటి పలు ప్రాంతాల్లో బేకరీలు, దుకాణాలు, గోదాములు వెలిసినప్పటికీ కొంతమంది శానిటరీ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించక పోవడం ఒక ఎత్తైతే, మరికొంతమంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జవాన్లను పంపి వసూళ్ల దందా సా గుతుందని ఆరోపణలు ఉన్నాయి. అందువల్ల బల్దియా ఆదాయానికి భారీగా గండిపడుతుంది. బల్దియాలో ఆదాయం లేక నగర అభివృద్ధి పనులను చేసిన కాంట్రాక్టర్లకు, అదేవిధంగా వేకువ జామున లేచి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో పాటుపడుతున్న పారిశుధ్య కార్మికులకు కనీసం ప్రతినెల వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఉన్నట్లు తె లుస్తుంది. దుకాణాలకు కొలతల ప్రకారం ట్రేడ్ లై సెన్స్‌ఇచ్చి ప్రతిఏడాది దుకాణదారుల యాజమా న్యం నుండి టాక్స్ వసూలు చేస్తే బల్దియాకు భారీ ఆదాయం వస్తుంది. కానీ కొంతమంది సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లకు అప్పజెప్పడంతో జవాన్లు ట్రేడ్ లైసెన్స్ లేని యాజమానుల వద్ద అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాల యాజమాన్యాలకు అవగాహన కల్పిస్తే ట్రేడ్‌లైసెన్సుల సంఖ్య పెరగడంతో పాటు బల్దియాకు ఆదాయం భారీగా వస్తుందనే పలువురు చర్చించుకుంటున్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేని షాపులకు భారీ జరిమానా : డాక్టర్ రాజారెడ్డి, సీఎం హెచ్‌ఓ



బల్దియా పరిధిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా కొన్ని షాపులు నడుపుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని వాటిపై క్షేత్రస్థాయిలోకి విచారణ చేపడుతున్నాము. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తే భారీ పెనాల్టీ వేస్తున్నాము. దుకాణ యాజమాన్యాలు ట్రేడ్ లైసెన్స్ తప్పకుండా తీసుకోవాలి. శానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

రాజకీయాలకతీతంగా రైతులకు రుణాలు : ఎమ్మెల్యే దొంతి

- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చెన్నారావుపేట

రాజకీయాలకు అతీతంగా రైతులకు రుణాలు అందిస్తున్నామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం నూతన రైతులకు రుణాల పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి,సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డిలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గత పన్నెండు సంవత్సరాలనుండి కొత్త సభ్యులకు రుణాలు మంజూరు చేయలేదని, ఇప్పుడు 1100మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాజకీయా లకతీతంగా ఎలాంటి పైరవీలు లేకుండా ఎకరానికి రూ.50వేల చొప్పున రూ.1లక్ష పరిమితితో రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుతామనీ, రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే పూర్తి స్థాయిలో మాఫీ చేస్తామని అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ...

మండల కేంద్రం లోని పాత సొసైటీ ఆవరణలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పంటలను అమ్ముకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో మాత్రమే రైతులు తమ పంటలను అమ్ముకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, సొసైటీ చైర్మన్ లు,వైస్ చైర్మన్ లు, మండల అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, సొసైటీ డైరెక్టర్ లు, ఆయా గ్రామాల రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లయ్య ఆశలను కొనసాగిస్తాం



నవతెలంగాణ-నర్సంపేట

సీపీఐ(ఎం) చెల్పూరి మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. ఇటీవల గిర్నిబావిలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన చెల్పూపూరి మల్లయ్య సంస్మరణసభ సోమవారం గిర్నిబావిలో కొంగర నరసింహస్వామి అధ్యక్షతన నిర్వహించారు. సభలో ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకోసం మల్లయ్య ఎర్రజెండా చేతబూని ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా ప్రజలపక్షాన పోరాటాలుచేసిన యోధుడని కొనియాడారు. సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి సభ్యులు కొరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య మాట్లాడుతూ ఆశయాలను సాధించడం కోసం ఎర్రజెండాను మల్లయ్య పైకెత్తి పోరాడినాడో ఆ జెండాను ముందుకు తీసుకువెళతామన్నారు. పేద ప్రజల పక్షాన దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను చీల్చే కుట్ర, కుతంత్రాలకు మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించడమే మల్లయ్యకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాట్ల భద్రయ్య, సీపీఐ(ఎం) నాయకులు హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, చిల్పూరి మొగిలి, పుచ్చకాయ నరసింహారెడ్డి, చల్ల నరసింహారెడ్డి, కోడం రమేష్ ,అక్క పెళ్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలి



నవతెలంగాణ-నర్సంపేట

జూలై నెలలో పదవీ విరమణ పొందిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు వెంటనే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి అని కోరుతూ సోమవారం హైదరాబాదులోని కమిషనర్ కార్యాలయంలో మహిళా అభివృద్ధి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీని తెలంగాణ అంగన్వాడి టీచర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ (టీఆర్టీటీయు) రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో కలిసి వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ 1975 లో ప్రారంభమైన ఐసీడీఎస్‌లో దాదాపు 39 ఏళ్లు చాలీచాలని గౌరవ వేతనంతో వెట్టిచాకిరీ చేసి ఏప్రిల్ 1వ తేదీ నాటికి 65 ఏళ్లు నిండి ఉద్యోగ విరమణ చేసిన అంగన్వాడీటీచర్, అండ్ హెల్పర్‌లు జూలై 1వ తేదీ నుండి విధులు చేయకుండా ఉన్నారని, వృద్ధాప్యంలో వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం టీచర్ కి రూ.2 లక్షలు, ఆయాకు రూ.1లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెన్షన్‌సౌకర్యం కల్పించాలని కోరారు.

వీటితోపాటు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కమీషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి వి.రమాతార, కోశాధికారి, వేదవతి, రాష్ట్ర నాయకులు జే ఎల్లమ్మ, పీ.రజిత ఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన సెక్రటరీ

నవతెలంగాణ-వరంగల్

బల్దియాలో ఇటీవల సెక్రటరీగా నియమితులైన లక్క అలివేలు సోమవారం కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సెక్రటరీకి శుభాకాంక్షలు తెలిపారు. సెక్రటరీగా నియామకమైన అలివేలు మహబూబాబాద్ ఆర్డీఓగా విధులు నిర్వహించారు.

సర్వేలో అలసత్వం వహిస్తే చర్యలు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఎన్యుమరేటర్ 150 నుండి 175 వరకు కుటుంబాల పూర్తి వివరాలను సేకరించాలని, కుటుంబ సర్వేలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి ఎం.నీరజ హెచ్చరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని అన్నిగ్రామాల ఎన్యూమరేటర్లకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ , కుల సర్వేపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతీ ఎన్యుమరేటర్ 150 నుండి 175 కుటుంబాల పూర్తి వివరాలు సేకరించి నిర్ణీత గడువులోపు సర్వేపూర్తి చేసి డాటాఎంట్రీ కూడా ఎలాంటి తప్పులు లేకుండా చేయించాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ ఎం.శంకర్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు అందరూ కూడా మొదటగా సర్వే చేసే ఇండ్ల వివరాలు సేకరించి అన్ని ఇళ్లకు స్టిక్కర్స్ అంటించి కుటుంబ యజమాని వివరాలు ఈనెల 8లోపు అందించాలన్నారు. ఈనెల 9 నుండి అన్ని గ్రామాల్లో సర్వే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లింగారెడ్డి, ఏపీఓ సుశీల్ కుమార్, ఏఎస్ఓ స్రవంత్, పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ నాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, ఎన్యూమరేటర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి ధాన్యం విక్రయించవద్దు

నవతెలంగాణ-చెన్నారావుపేట

దళారులను నమ్మి ధాన్యాన్ని విక్రయించవద్దని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోనాపురం గ్రామంలో చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రైతులు ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, బానోతు పూల్ శంకర్, జున్నుతుల రమాదేవి మహేందర్‌రెడ్డి, ఏవో గోపాల్ రెడ్డి, ఏ ఈ ఓ శశి కుమార్, కౌడగానీ రాజీరు, చిలువేరు చిరంజీవి, చిలువేరు రంజిత్, ఫీల్డ్ ఆఫీసర్ మాసాడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని 11కేవీ సీపీఎస్ ఫీడర్ నిర్వహణకు మంగళవారం పాత ఎమ్మార్వో ఆఫీస్, విశ్వనాథ్‌కాలనీ పోలీస్ స్టేషన్, పద్మశాలీకాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని వరంగల్ డీఈఈ మల్లికార్జున్ పేర్కొన్నారు.

గ్రామాల్లోని పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా ? : పులుగు సాగర్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం

తాజా మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అడిగితే అరెస్టులు చేపిస్తారా? ఇది ఎక్కడి న్యాయం? శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచుల ఉద్యమాన్ని అణిచివేయడం, సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం, అరెస్టులు చేయడం బాధాకరమని జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌లో అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, ఉపాధ్యక్షులు ఇజ్జగిరి స్వప్నఅశోక్, సెక్రటరీ గుగులోతు రవి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన సర్పంచులను వెంటనే విడుదల చేయాలని, సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం వడ్డీలకు అప్పులు చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో వడ్డీలకు తెచ్చిన అప్పులు పెరిగిపోయి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లుల అమలు చేసే ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కావస్తున్న ఇంతవరకు గ్రామాల్లో అభివృద్ధి చేయకపోగా గతంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులను చెల్లింపక మాజీ సర్పంచులను మనోవేదనకు గురిచేస్తూ ప్రభుత్వం దుశ్చర్యకు పాల్పడుతుందన్నారు. శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచ్‌ల మీద కక్షసాధింపు చర్యతో అణచివేస్తూ అరెస్టు చేయడం శోచనీయమన్నారు. మండలంలో సర్పంచ్‌ల అరెస్టుకు నిరసన గా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి వారికి సంఘీభావం తెలిపారు.



మాజీ సర్పంచులను అరెస్టు చేయడం అనైతికం

రాయపర్తి : శాంతియుత నిరసనకు హైదరాబాద్ కు వెళ్తున్న తాజా మాజీ సర్పంచులను అరెస్టు చేయడం అనైతికమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను ఇవ్వాలని ఏడాదికాలంగా రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజా పాలన సాగడం లేదని అరెస్టుల పాలన కొనసాగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పెడచెవిన పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఊరేగుతున్నారని అభివర్ణించారు. గ్రామ అభివృద్ధి కోసం లక్షల రూపాయలు వెచించిన సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడేదాకా రాష్ట్ర ప్రభుత్వం స్పందించదా అని ప్రశ్నించారు. గ్రామాల సస్యశ్యామలం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రగతి వంటి అద్భుతమైన పథకాలను ప్రవేశపెడితే నేటి ప్రభుత్వం పథకాలను కొనసాగించకుండా మొండిగా వ్యవహరించడం విడ్డూరంగా ఉంది అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, కాట్రపల్లి మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గన్నరం మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చిన్నల రాజబాబు, కుందూరు యాదగిరి రెడ్డి, పోగులకొండ వేణు, భాషబోయిన సుధాకర్, అశ్రఫ్ పాషా, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, పనికర కుమార్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ హైదరాబాద్ లో ఆందోళన చేపట్టడానికి వెళుతుండగా చెన్నారావు పేట పోలీసులు మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్టు చేశారు. సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు, చెన్నారావుపేట గ్రామమాజీ సర్పంచ్‌లు కుండె మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు అనుముల కుమారస్వామి, అంద్ర విజయరాణి బాలజోజిలను ఎస్ఐ రాజేష్‌రెడ్డి ముందస్తు అరెస్టుచేశారు. పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సరి కాదని వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



నవతెలంగాణ-ఐనవోలు

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని కొండపర్తి గ్రామంలో సరస్వతి గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యంలో ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజాప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు, రైతును రాజు చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500లు బోనస్ ఇస్తుందని గుర్తు చేశారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరంలోని పలు సమస్యల పరిష్కార దిశగా అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ సమాఖ్య మహిళలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ ....

మండల పరిధిలోని కొండాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామాయలం చైర్మన్ వడ్డేపల్లి వెంకటేశ్వర్లు కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా సోమవారం ఆయన నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి, రామకృష్ణాపురం గ్రామాల్లో మహిళా గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, నడికూడ మండల తహసిల్దార్ నాగరాజు, ఏపీఎం రమాదేవి హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నవడ్లకు ఒక క్వింటాల్‌కు రూ.500లు బోనస్ అందజేయడం సంతోషకరమని పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. అన్నదాతలు పండించిన ప్రతి వారి ధాన్యం గింజ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకుని ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని, తేమశాతం చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోకూడదన్నారు. దేశంలోనే ఎక్కడలేనివిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఈవోలు, వెంకటేశ్వర్లపల్లిలో సీసీ రేణుక, సీఏ సుమలత, చైతన్య మహిళ గ్రామైక్య సంఘం కమిటీ సభ్యులు సుమలత, నవ్యశ్రీ, లక్ష్మి, అలాగే రామకృష్ణాపురంలో సిసి రాజు, మహేశ్వరి మహిళా గ్రామఖ్య సంఘం కమిటీ సభ్యులు పద్మ, సునీత, రజిత, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల తర్వాతే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రేషన్‌కార్డులు ఇచ్చిన తరువాతనే ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు అందిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేస్తే సరియైన న్యాయం జరుగుతుం దన్నారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారం రోజులు గడుస్తున్నా నేటికీ రైస్ మిల్లులు అటాచ్‌మెంట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరి కోతలుకోసి దాదాపుగా 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు ఈ ప్రభుత్వం మండలంలోని సూరారం, దండేపల్లి, బావు పేట, గోపాలపుర్ తదితర గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే అదునుగా దళారులు తక్కువ ధరకు రైతుల కల్లాల్లో కొనుగోలు చేస్తున్నారన్నారు. వెంటనే రైస్ మిల్లర్లకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు.

ఈ సమావేశంలో సీపీఐ నాయకులు లక్ష్మణ్, నిమ్మల మనోహర్, వెంకటరమణ, మొండయ్య తదితరులు ఉన్నారు.

అప్పులు చేసి అభివృద్ధి చేయడం నేరమా ?

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని గ్రామాల సర్పంచ్‌లు అందరూ అభివృద్ధి పనులకు పెట్టిన బిల్లుల కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం కోసం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడి నుండి ర్యాలీగా సెక్రటేరియట్ వద్ద రిలేనిరాహార దీక్షకు వెళ్లే క్రమంలో 12 గంటలకు ఒక ఉగ్రవాదులను, దొంగలను అరెస్టు చేసినట్లు సర్పంచులను అరెస్టు చేసి పరకాల పోలీస్ స్టేషన్ తీసుకు రావడం ప్రభుత్వానికి సిగ్గుచేటని సర్పంచులు మండిపడ్డారు. గ్రామప్రజలు పార్టీలకతీతంగా తమ అమూల్యమైన ఓటువేసి ఒక సర్పంచ్‌ను గెలిపిస్తే గెలిచిన అభ్యర్థి ప్రథమ పౌరుడు బాధ్యతగా అభివృద్ధి పనులు చేయడం కోసం అప్పులు తెచ్చి పనులు చేసి ప్రజలకు అవసరాల కోసం సుమారుగా నడికుడ గ్రామానికి రూ.50 లక్షలు బంగారం తాకట్టు పెట్టి, భూములను బ్యాంకులో కుద వపెట్టి అప్పులు చేయడం జరిగిందన్నారు. ప్రతీ గ్రామ సర్పంచ్ అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత ధోరనితో సర్పంచులను ఇబ్బంది పెడుతున్న తరుణంలో మరోసారి ప్రభుత్వానికి నిరసన తెలియజేయడానికి సర్పంచులు శాంతియుత నిరసనకు వెళ్లే క్రమంలో అక్రమ అరెస్ట్ చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సాంబశివరెడ్డి, నడికూడా సర్పంచ్ ఊర రవీందర్‌రావు, పులిగిల్ల సర్పంచ్ సదానందం, ముస్తాలపెల్లి సర్పంచ్ రవీందర్ అలాగే ఈడ గ్రామాలకు సర్పంచులు ఉన్నారు.


రాష్‌డ్రైవింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

అతివేగంగా, అజాగ్రత్తగా ద్విచక్ర వాహనం నడిపి మరో ద్విచక్ర వాహనం ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దేశాయిపేటకు చెందిన సామల భాస్కర్‌రమ దంపతులు ద్విచక్రవాహనంపై నగరానికి వస్తున్న క్రమంలో ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన వడికల సురేష్ గూడెప్పహాడ్ పెట్రోల్ పంపు వద్ద బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో భార్యభర్తలకు ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్యార్మీ వేడుకల్లో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పర్వతగిరి



గ్యార్మీ వేడుకల్లో ఓ వ్యక్తి ఆనందంతో డాన్స్ చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండలం లోని అన్నారం షరీఫ్ లో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ కదీర్(50) ముప్పై ఏళ్ల క్రితం హసన్‌పర్తి మండలం అనంతసాగర్ నుంచి బతుకుదెరువు నిమిత్తం అన్నారం షరీఫ్ వచ్చి జీవనం కొనసాగిస్తున్నాడు. ముస్లీంల పండుగ ఆదివారం నిర్వహించుకుంటుండగా జెండా ఊరేగింపులో కదీర్ పాల్గొని ఒక్క సారిగా చాతిలో నొప్పి రావడంతో కుప్పకూలి మృతి చెందాడు. కదీర్ పేదరికంలో ఉండడంతో అతని దహనసంస్కారాలకు గ్రామస్తులు ఆర్థిక సాయం అందించి పూర్తి చేశారు. కాగా కదీర్‌కు భార్య రషీదా, అరిఫా, టిల్లు, గౌషియా ఆడపిల్లలు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

హనుమకొండ జిల్లా అద నపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేయగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీ కరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజే సిన ఫిర్యాదులను పరిష్కరించాలని సంబంధితశాఖల అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో 73 దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలి



- విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలి
- రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి
- సీపీఐ(ఎం) నాయకులు సారంపెల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ-నయీంనగర్

బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతులకు నష్టం చేసే విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో కాగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి, రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటికి అమలు చేయాలేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై అన్ని వర్గాల ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపెల్లి మల్లారెడ్డి హెచ్చరించారు. సోమవారం హనుమకొండలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జిల్లాకమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగిన స్టడీసర్కిల్‌కు ముఖ్య అతిథులుగా సారంపెల్లి మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై మరింత భారాలు మోపడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశసంపదను కార్పొరేట్లకు, మతోన్మాదులకు, పెత్తందారులకు దోచిపెడుతుందన్నారు. గ్రామీణ ప్రాంత పేదలవి ఓట్లు వేసుకొని, నిదులు మాత్రం కార్పొరేట్ శక్తులకు కేటాయిస్తున్నదన్నారు. విద్యవైద్యం,ఉపాధి పేదలకు అందజేయకుండా, ప్రైవేట్ శక్తులకు కట్టబెడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నదని విమర్శించారు. బడా పెట్టుబడిదారులకు మాత్రం సబ్సిడీలను ఇస్తు, మరోపక్క పేదల పొట్టలు కొడుతుందని ఆవేదన వెలిబుచ్చారు.

నేటికీ నూటికి 70శాతం మందికి పైగా సెంటు భూమిలేని పరిస్థితి ఉన్నదని వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మిగులు భూములను పంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు కలిపి ఒక్కొక్క లబ్ధిదారునికి మొత్తం రూ.10 లక్షలలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జి.రాములు, కాడబోయిన లింగయ్య, డి.తిరుపతి, డి.భానునాయక్, జిల్లా నాయకులు సీతారాం, ఏఎస్‌రావు, ఓ.సాంబయ్య, కిషోర్, కుమార్, కారు ఉపేందర్, రమ, నారాయణరెడ్డి, లింగమూర్తి, రాజు, సోమనర్సయ్య, ఉప్పలయ్య,చారి పాల్గొన్నారు.

విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలి

ఐనవోలు : కేంద్ర రాష్ట్ర రైతులను మోసం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా మారిందని అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం మండల ముచ్చుల సమావేశం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మడిగే నాగరాజు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రూ.2లక్షల రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటికీ రుణమాఫీ రైతుభరోసా వేయకపోవడం రైతులను మోసం చేయడమేనని మల్లారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ నష్టాన్ని తగ్గించి చూపటానికి వ్యవసాయ పంపుసెట్ల వినియోగంపై అదనపు వినియోగాన్ని చూపుతున్నారన్నారు. 18శాతం విద్యుత్‌ను వ్యవసాయరంగానికి ఇస్తున్నట్లు లెక్క పెడుతున్నారు. ఎక్కడో పట్టణప్రాంతాల్లో జరుగుతున్న అవకతవకాలను గ్రామీణ ప్రాంత వినియోగదారులపై ఎత్తి చూపుతున్నారన్నారు. బిల్లింగ్‌లో కూడా వేల రూపాయలు వస్తున్నా సరిచేయమని కార్యాలయాల చుట్టు తిరిగిన పట్టించుకునే నాథుడు లేడన్నారు. విద్యుత్ వినియోగ లోటును భర్తీ చేయటానికి అత్యధిక రేటుకు చత్తీస్ ఘడ్ నుండి కొనుగోలు చేయటానికి ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకుంది. ఈ అగ్రిమెంట్ ప్రకారం విద్యుత్ కొనుగోలు చేస్తే వినియోగదారులపై భారం పెరుగుతుంది. 33/11 సబ్ స్టేషన్ల నిర్వాహణను మెరుగు పరచి తగినంత సిబ్బందిని నియమించినపుడే అప్రకటిత విద్యుత్ కోతలు తగ్గుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య, కే.ఉపేందర్. బండ్ల కార్యదర్శి మోహన్‌రావు, కుంకాల నారాయణరెడ్డి, దీకొండ ఉప్పలయ్య, మహేందర్, బాబురావు, చిన్న మహేందర్, జక్కుల నర్సయ్య, లెక్కల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్



నవతెలంగాణ-నయీంనగర్

నిరుద్యోగ యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ డిమాండ్ చేశారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్యభవన్‌లో జరిగిన డీవైఎఫ్ఐ కార్యకర్తల సమావేశానికి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల్లో అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన పాలకులు అధికారంలోకి రావడంతోనే హామీలను విస్మరిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో యువత గురించి మాట్లాడే పాలకులు ఎన్నికల తర్వాత ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. ఓట్ల కోసమే యువతను వాడుకుంటున్నారని, కేంద్రం, రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరారు.

ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బిజెపి ప్రభుత్వం ఉన్న ఉద్యోగాల తొలగిస్తుందని, ఇప్పటికీ రైల్వేలో కొత్తగా నియామకాలు చేసిన దాఖలాలు లేవని, ప్రైవేటు కార్పొరేషన్ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ సంస్థలను విస్మరిస్తూ యువతపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, నాయకులు జంపాల రమేష్, జె.కుమార్, అశోక్, సంతోష్, బాబు, రాజేందర్, సతీష్, రాజు , నవీన్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఎస్సీ వర్గీకరణకు ఉద్యమించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాజకీయ పార్టీలకు అతీతంగా మాదిగలందరు ఎస్సీ ల వర్గీకరణ కొరకు ఉద్యమించాలని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఆదివారం వారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టు వద్ద గల కేఎల్‌ఎన్ కన్వెన్షన్‌లో మాదిగ, మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖాసీం మాట్లాడుతూ మందకృష్ణమాదిగ సారథ్యంలో ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యమే ధ్యేయంగా 30ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి భారత దేశంలోని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జిల ధర్మాసనంతో కూడిన చంద్రచూడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదని జడ్జిమెంట్ వెలువడవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఆగస్టు 1న వచ్చినటువంటి జడ్జిమెంట్‌ను సీఎం నిండు అసెంబ్లీ సమావేశంలోనే ఈ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అద్దూరి లక్ష్మణ్ కుమార్, సంపత్ కుమార్, కంభంపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే లు కొండేటి శ్రీధర్, ఆరూరి రమేష్, తాటికొండ రాజయ్య, ఆరెపల్లి మోహన్, మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు సంగాల విక్టరీబాబు, ముత్తయ్య, భరత్ భూషణ్, దేవరకొండ అనిల్,ఎంఆర్ పిఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, బొట్ల బిక్షపతి మాదిగ, పుట్ట రవిమాదిగ, రాష్ట్ర అధ్యక్షులు నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బిర్రు మహేందర్ మాదిగ,ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ-కమలాపూర్



రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలులో విఫలమైందని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలులో విఫలమైందని మండిపడ్డారు. ఐకేపీ, సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. ఒకపక్క అకాల వర్షాలు వస్తున్న రాష్ట్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తుందని మండిపడ్డారు. వరిధాన్యం కొనుగోలు కేం ద్రాలను పేరుకే ఏర్పాటు చేసి రోజులు గడుస్తున్న ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిగింజను కొనుగోలు వరకు రైతు ల పక్షాన పోరాడుతానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని అ న్నారు. ఇప్పటికైనా వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేశామని గొప్పలుచెప్పుకుంటున్న ప్రభుత్వం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని 60శాతం రైతు రుణమాఫీ ఇప్పటివరకు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతులు పండించిన ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కళ్యాణి లక్ష్మణ్, నవీన్, సింగిల్ విండో వైస్ చెర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ కష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, కమలాపూర్ మాజీ ఎంపీటీసీలు అశోక్, మెండు రమేష్, మాట్లా వెంకటేశ్వర్లు, కమలాపూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఇతర గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుందేడు, కన్నూరు, భీంపల్లి, ఉప్పులపల్లి, ఉప్పల్, దేశరాజుపల్లి, కానిపర్తి, శంభునిపల్లి, కమలాపూర్, గూడూర్, అంబాల, శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం, గోపాలపూర్, నేరెళ్ళ, వంగపల్లి, పంగిడిపల్లి, మర్రిపల్లి గూడెంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరిస్తుందని అన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎంఆర్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లిఅందజేశారు. పేద, నిరుపేదలకు ఆర్థికసహాయం అందించడంలో ధృఢ సంకల్పంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలి

- హనుమకొండ జెడ్పీ సీఈఓ విద్యాలత



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సకాలంలో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా పరిషత్ సీఈఓ విద్యాలత అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని హైస్కూల్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేపై ఎన్యుమెరేటర్స్, సూపర్వైజర్స్ కు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ విద్యాలత మాట్లాడుతూ గ్రామంలోని సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులరంగాల్లో సర్వే పకడ్బందిగా చేయాలని చూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ కర్ణాకర్ రెడ్డి, మండల ప్రణాళిక, ఎంపీసీఓ రోజా,ఇజిఎస్ ఏపీవో విజయలక్ష్మి,సెర్ప్ ఏపీఎం ప్రభాకర్, ఏఈలు శ్రీనివాస్, కిషోర్, టీచర్స్, ఎన్యుమేటర్స్, సూపర్ వైజ ర్స్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-వేలేరు



అప్పులబాధ భరించలేక ఓ రైతు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఎర్రబెల్లి లో సోమవారం చోటు చేసుకుంది. వేలేరు ఎస్ఐ ఎ.సురేష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన బెల్లం శ్రీశైలం(55) అనే రైతు తనకున్న రెండెకరాల వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేస్తున్నాడు. గత మూడేళ్లుగా పంట దిగుబడులు సరిగా లేకపోవడంతో అప్పులు అధికమయ్యాయి. వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న శ్రీశైలం అప్పులు తీర్చేమార్గం లేక తీవ్రంగా మథనపడసాగాడు. ఈ క్రమంలో కుమార్తె వివాహం ఇటీవల చేయడంతో అప్పులభారం మరింత ఎక్కువ అయింది. దీంతో జీవితంపై విరక్తి చెందిన శ్రీశైలం సోమవారం ఉదయం తెల్లవారుజామున వ్యవసాయ పొలానికి వెళుతున్నానని ఇంట్లోచెప్పి వెళ్లి పొలం సమీపంలోని గుడిసెలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనను చూసిన సమీపంలోని రైతులు సమాచారం కుటుంబ సభ్యులకు అందించారు. హుటాహుటిన తరలివెళ్లిన భార్య స్వరూప, కుమారుడికి విగతజీవిగా వేలాడుతున్న శ్రీశైలం కనిపించడంతో భోరున విలపించారు. మృతుడి సతీమణి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు
- భట్టుపల్లిలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ భట్టుపల్లిలో పాత రోడ్డు సరిగా లేనందున ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఆర్అండ్‌బీ నిధుల నుంచి రూ.1.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని పలు సమస్యల మీద గ్రామ ప్రజలతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులు మా జీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూమి తనకు పట్టా చేయాలని రైతు ఆందోళన

- క్రషర్‌కు వెళ్లే దారికి అడ్డంగా చెట్ల కొమ్మలు వేసి నిరసన

నవతెలంగాణ-శాయంపేట

తన తండ్రి కొనుగోలు చేసిన భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని, తన భూమి పట్టాను తన పేరు మీద చేయించాలని డిమాండ్ చేస్తూ రైతు రాయిని ప్రసన్నకుమార్ క్రషర్‌కు వెళ్లే దారికి అడ్డంగా చెట్ల కొమ్మలు వేసి నిరసన వ్యక్తం చేయగా తోటి రైతులు మద్దతు తెలిపిన సంఘటన మండలంలోని గోవిందాపూర్‌లో సోమవారం జరిగింది. బాధిత రైతు ప్రసన్నకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన రాయిని శ్రీనివాస్ 2001 మే 24న ముప్పు ధనుంజయ వద్ద నుండి సర్వే నెంబర్ 638లో 1 ఎకరం 14 గుంటల భూమి కొనుగోలు చేశాడు. ఇదే భూమిని 2019 జూలై 15న బాలాజీ క్రషర్ యజమాని గంద్ర భూపాల్ రెడ్డితో లీజ్ అగ్రిమెంట్ చేసుకున్నారు. శ్రీనివాస్ కుమారుడు ప్రసన్నకుమార్ చదువుల కోసం పట్టణాలకు వెళ్లగా, తండ్రి చనిపోవడంతో తన పేరుపై పట్టా చేసుకోవడానికి సాదా బైనామాకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. మరో క్రషర్ యజమాని రవీందర్‌రావు తన భూమిని అక్రమంగా ఎకరం 12 గుంటలు పట్టా చేసుకున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకొని తన భూమి తన పేరు మీదికి పట్టా చేయాలని పలుమార్లు అడిగితే రేపు, మాపు అంటూ కాలయాపన చేశాడని అన్నారు. తన భూమిపై సర్వే చేపిస్తే సర్వేయర్ పై ఒత్తిడి తెచ్చి రిపోర్టు ఇవ్వకుండా వారు అడ్డుకుంటున్నట్లు ఆరోపించారు. మా భూములు కూడా కొన్ని పట్టాకాకుండా పోయాయని, మా భూమి మాకు ఇప్పిస్తే పట్టా చేస్తామని వారు చెప్పినట్లు తెలిపారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో సోమవారం క్రషర్లకు వెళ్లే గారికి అడ్డంగా చెట్ల కొమ్మలు వేసి నిరసన తెలుపగా, తోటి రైతులు మద్దతు తెలిపారు. ఇప్పటికైనా నా తండ్రి భూమిని తనపై పట్టా చేయాలని ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు.



కాళేశ్వరంలో 'గోదావరి నది హారతి '



నవతెలంగాణ-మహాదేవపూర్

దేవాదాయ ధర్మాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం కార్తీక మాసం ప్రతి సోమవారం గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహాదేవపూర్ మండలం శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన రాజ గోపురం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు బయ లుదేరి ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవస్థానం ధ్వజస్తంభం వద్ద సామూహిక సహస్ర దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్ గూడాల శ్రీనివాస్, మంథని మునిసిపల్ చైర్మన్ పెంద్రి రమ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

మంగళవారం నవంబర్ 05, 2024

విద్యుత్‌శాఖ అధికారుల పొలంబాట



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని జంపంగవాయి, కొత్తూరు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం విద్యుత్‌శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లో పర్యటించారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గద్దె ఎత్తు పెంచడం, కొత్త ఏబీ స్విచ్లు, హెచ్‌జి ఫ్యూసెట్లు, డ్యామేజ్ అ యిన పోల్స్(విద్యుత్ స్తంభాలు) స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేసే పనులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల భారినపడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్, ఇన్చార్జి రమేష్ ఎస్ ఎల్ ఐ వెంకటేశ్వర్లు, ఎల్ ఐ కమలాకర్, శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతును దోపిడీ చేస్తే క్షమించం : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-చిట్యాల

రైతులను దోపిడీ చేస్తే ఊరుకోమని రైతులు పండించిన పంటకు న్యాయబద్ధంగా ధర కేటాయించి ఎలాంటి దోపిడీ లేకుండా వ్యాపారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండల కేంద్ర శివారులో బాలమురుగన్ కాటన్ ఇండస్ట్రీస్ మిల్లును నూతనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేయాలంటే ఇండస్ట్రీలు రావాలని, రైతులు ఆదరించాలని అన్నారు. పండిన పంటను ఎక్కడికో దూర ప్రాంతాలకు తీసుకెళ్లకుండా వ్యాపారులు ఏర్పాటు చేసిన కాటన్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తేమ శాతాన్ని చూసుకొని అధిక ధర పడేలా రైతులు, వ్యాపారులు సమన్వయంతో అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ఒక్కో రైతు 5 నుంచి 10 ఎకరాలు పత్తిని పండిస్తారని అన్నారు. అలాంటి రైతులకు ఎక్కడి నుండో వచ్చిన వ్యాపారులు కోట్ల రూపాయలను వెచ్చించి కాటన్ మిల్లను ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. రైతులను మోసం చేస్తే వ్యాపారులను వదిలిపెట్టమని అన్నారు. చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి బాలమురుగన్ ఇండస్ట్రీస్ యజమాన్యం బచ్చు భాస్కర్, జిల్లా నాయకులు ఎస్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, దొడ్డి కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ముగిరాల మధు వంశీకృష్ణ, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు ఓరం సమ్మయ్య, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

మండల కేంద్రంలోని శాంతినగర్ శివారులోని శ్రీ అంజనేయ కాటన్ మిల్‌లో సోమవారం సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మకుండా తమ పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. మిల్లర్ యజమానులు కాటన్ లో కాంటా కొట్టకుండా రైతులకు న్యాయబద్ధంగా తేమశాతాన్ని చూసి అధిక రేటు పడేలా సీసీఐ కొనుగోలు ద్వారా ధర నిర్ణయించాలని సూచించారు. శ్రీ ఆంజనేయ కాటన్ మిల్ యజమాన్యం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అడపడుచులకు కళ్యాణలక్ష్మి వరం

చిట్యాల : పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి వరం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూపాలపల్లి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు.రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామ న్నారు. పేద ప్రజల కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ ఆద రించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, నాయకులు మధు వంశీ కృష్ణ, బుర్ర లక్ష్మన్ గౌడ్, కామీడీ రత్నాకర్ రెడ్డి, ఒరం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : కళ్యాణలక్ష్మి ఆడబిడ్డలకు వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాల్లోని 43 మంది గాను రూ.43లక్షల4వేల988 విలువైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయా కుటుంబాలకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తాహసీల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వ రరావు, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు, జిల్లా వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పున్నం రవి, సూరం వీ రేందర్, కొలెపాక సాంబయ్య, మేకల బిక్షపతి, రవీందర్ రెడ్డి, శంకర్, బ్రహ్మం, తిరుపతి, మహేం దర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఆర్డీఓ మంగిలాల్ తో కలిసి స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులను రెచ్చగొట్టేలా మాట్లాడొద్దు

ఎస్సై రేఖ అశోక్



నవతెలంగాణ-గణపురం

వివిధ సంఘాల నాయకులు, మతాలను రెచ్చగొట్టేలా విద్యార్థులతో మాట్లాడొద్దని ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని టీఎస్ మోడల్ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఎవరైనా కులమతాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే తమకు సమాచారం అందించాలన్నారు. ఆకతాయిలు పాఠశాల సమీపంలో అసభ్యకరంగా మాట్లాడితే తగిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

జీఎంగా రాజేశ్వర్‌రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. రాజేశ్వర్‌రెడ్డి మందమర్రి ఏరియాలో ఎస్‌ఓటు జీఎంగా విధులు నిర్వహించి ప్రమోషన్ పై భూపాలపల్లి ఏరియా కు జీఎంగా వచ్చారు. జీఎంగా బాధ్యతలు చేపట్టడానికి ముందు రాజేశ్వర్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏరియాలోని అన్ని విభాగాల, గనుల అధికారులతో సమావేశమయ్యారు. ఏరియా అభి వృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం కవీంద్ర, కేటీకే ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, ఏజీఎం లు ఎస్.జోతి, రామక ష?, ఏరియా ఇంజనీర్ రామకృష్ణారెడ్డి, ఏసీఎంఓ డాక్టర్ పద్మజ, డీజీఎం(సివిల్) రవి కుమార్, డీజీఎం(వర్క్ షాప్) రాజారావు, పర్సనల్ మేనేజర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కబడ్డీ పోటీలకు 'శ్రీ నేతాజీ' విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-గణపురం

ఎస్‌జీఎఫ్ఐ ఉమ్మడి జిల్లా అండర్-14 కబడ్డీ పోటీలకు మండలంలోని బస్వరాజుపల్లి లోని శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు ఎంపిక అయి నట్లు కరస్పాండెంట్ ఉడత సాంబయ్య సోమవారం తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్-14 బాలుర విభాగంలో నల్లెల సిద్ధు, అంబటి జస్వంత్, ఇజ్జిగిరి వంశీ అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. సదరు విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

చిట్యాల పోలిస్‌స్టేషన్ పరిధిలో నాకాబంది



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పోలిస్ స్టేషన్ పరిధి శివాజీ సెంటర్‌లో సీఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నాకాబంది నిర్వహించారు. వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అంతకుముందు చిట్యాల, మొగు ళ్లపల్లి పోలీసులకు వాహన తనిఖీ నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన మెలుకువల గురించి వివరించారు. ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వ హించాలని, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని సూచిం చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. ఇందులో భాగంగా ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, సరైన ధృవపత్రాలు లేని పది వాహ నాల యజమానులకు చలానా విధించినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ లు శ్రావణ్‌కుమార్, అశోక్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన తోడే లక్ష్మి ఇంట్లో నిషేధిత గుడుంబా విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో మహదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ తన సిబ్బందితో సోమవారం తనిఖీ చేపట్టారు. లక్ష్మి ఇంట్లో 6 లీటర్ల నిషేధిత గుడుంబా పట్టుబడగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు సోమవారం ములుగు మండలం బండారుపల్లి, ఇంచర్ల, జంగాలపల్లి, బరిగలపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ రైతులు పండించిన సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని, పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ఇంచర్ల పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కుమార్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవంత్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశిక్రిష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థి సుమన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోటా రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని అకినేపల్లి మల్లారం వాడగూడెం గ్రామాలలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మధ్యవర్తులను దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆయన తెలిపారు. రైతులు వత్సవాయి శ్రీధర్ వర్మ, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఎడ్లపల్లి నాగేశ్వరావు చదలవాడ శీను మైలా శ్రీను పూసల కనకం మైలా జయరాంరెడ్డి పాల్గొన్నారు.



సద్వినియోగం చేసుకోవాలి : పీఏసీఎస్ చైర్మెన్ ఎల్లారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పస్రా, గాంధీనగర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీవో జవహర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. మచ్చాపూర్, చల్వాయి, బుస్సాపూర్, గోవిందరావుపేట, దుంపలగూడెం, కర్లపల్లి, పసర, గాంధీ నగర్, కోటగడ్డ, మొట్లగూడెం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఇన్చార్జీలను కూడా నియమించామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాళ్‌కు రూ.2320 కామన్ వెరైటీస్‌కు క్వింటాళ్‌కు రూ.2300 ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ లభిస్తుందని అన్నారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తనను గాని బ్యాంకు సిబ్బందిని గాని సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. బ్యాంక్ సీఈవో తిరుపతి, బ్యాంకు డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

నార్లాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నార్లాపూర్‌లో పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. పీఏసీఎస్ సీఈవో స్వాతి, ఏఈఓ. రాజకుమార్ హాజరై మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. "ఏ" వన్ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు రూ.2,320, సీ గ్రేడ్ ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వాహకులు(కల్లం ఇన్‌చార్జి) మొక్క దుర్గయ్య, నునావత్ శ్రీను, రైతులు ఎనగంటి లక్ష్మయ్య, సం జీవరెడ్డి, ఊకే భూపతి, నరేందర్, బండి నాగేశ్వ రావు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



శిశువు మృతి ఘటన పట్ల విచారణ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

గర్భిణీ ప్రసవం అయి శిశువు మృతిచెందిన ఘటనలో డీఎంహెచ్ఓ మధుసూదన్ ఆదేశాల మేరకు ఆదివారం విచారణ చేపట్టారు. కాటారం మండలం దంతాలపల్లికి చెందిన గర్భిణీ హరిత మండల కేంద్రంలోని ప్రభు త్వ ఆరోగ్య కేంద్రానికి ఐదు రోజుల క్రితం ప్రసవానికి వచ్చింది. మూడు రో జుల పాటు వైద్యురాలు, సిబ్బంది ఆస్పత్రిలో ఉంచుకొని నార్మల్ డెలివరీ కో సం ప్రయత్నించారని, దీంతో శిశువు మృతిచెందినట్లు బాధితురాలు, కుటుం బ సభ్యులు ఆరోపించారు. వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు విచారణ బృందం సభ్యులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవిరాథోడ్ విచారణ చేపట్టారు. హరిత ప్రస వం కోసం ఆస్పత్రికి వచ్చిన తేదీ, అందించిన వైద్యం, జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేసిన తేదీ, సమయం, రెఫరల్ చేయడానికి గల కారణాలను వైద్యాధికారిణి మౌనికను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిని పలు అంశాలపై ప్రశ్నించారు. విచారణ నివేదికను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారికి అందజేయనున్నట్లు విచారణ బృందం సభ్యులు తెలిపారు.




పొరపాట్లకు తావులేకుండా గణన చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియ ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా గణన చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) బాబూరావు తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహణకు నియమించిన భూపాలపల్లి, కాటారం డివిజన్ల ఎన్యూమరేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సీపీఓ సర్వే పై పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించి వారు మాట్లాడారు. సర్వేలో 10 మంది ఎన్యూమరేటర్లకు పర్యవేక్షణకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు చెప్పారు. సర్వే నిర్వహణలో మండల నోడల్ అధికారి, కోర్ టీము, జిల్లా నోడల్ అధికారిని నియమిస్తూ జిల్లా కలెక్టం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. 150 కుటుంబాలను ఒక బ్లాకుగా కేటాయించామని, తదుపరి కుటుంబాలకు బై నంబర్‌తో గణన చేయాలని తెలిపారు. సర్వే జరిగిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీ ఓలు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ-మహదేవపూర్

పెండింగ్ గ్రామపంచాయతీ బిల్లులు, ఇతర గ్రామ పనులకు సంబం ధించిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం చలో హైదరాబాద్, పెద్దమ్మతల్లి, బంజారా హిల్స్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మహదేవపూర్ మండలానికి చెందిన మాజీ సర్పంచులు శ్రీపతి బాబు, నాగుల లక్ష్మారెడ్డి, ఓడేటి రవీందర్ రెడ్డిని సోమవారం ఉదయం మహ దేవపూర్ బస్టాండ్ సెంటర్ వద్ద ఎస్ఐ కే పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ముం దస్తుగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.

తాడిచెర్ల కోల్ మైనింగ్ తనిఖీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ఓసిపి బ్లాక్-1లో సోమవారం మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆధ్వర్యంలో స్టార్ రేటింగ్ తరపున తనిఖీ బృందం కోల్ బ్లాక్ ఓపెన్ కాస్ట్ మైన్ తనిఖీ నిర్వహించారు. తనిఖీ బృందంలోఓఎస్డీ డీవి సుబ్రహ్మణ్యం, కొత్తగూడెం సిసిఓ అవినాష్ శుక్ల, వరంగల్ ఎన్ఐటి అసోసియేట్ ప్రొఫెసర్ అజయ్ పటేల్, జనరల్ మేనేజర్(సేఫ్టీ) కేరఘు కుమార్, టీజీ జెన్కోజనరల్ మేనేజర్(మైన్స్) పి మోహన్‌రావు తనిఖీ నిర్వహించారు. టీజీ జెన్కో ఏజెంట్. జీవకుమార్ పాల్గొని తాడిచర్ల వన్ కోల్ బ్లాకీ చెందిన వివిధ విభాగాలను తనిఖీ చేశారు. తాడిచెర్ల-1కోల్ బ్లాకు ఓపెన్ కాస్ట్ మైన్ పాటిస్తున్న సేఫ్టీ, ఎన్విరాన్మెంట్ ఇతర విభాగాలు పాటిస్తున్న పద్ధతులు పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్టార్ రేటింగ్ ఇన్స్పెక్షన్‌లో మంచి రేటింగ్ సాధించారని సూచించారు. అనంతరం ఏఎమ్మార్ బృందాన్ని అభినందించారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, ఆర్డీఓ ఎస్ వెంకటేష్‌తో కలసి దరఖాస్తులను స్వీకరించారు. రెవెన్యూ శాఖ - 17, పెన్షన్లు - 20, ఇందిరమ్మ ఇళ్ల - 3, ఉద్యోగ ఉపాధి - 7, ఇతర శాఖలకు సంబంధించినవి - 15, మొత్తం 62 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ ఎస్ గోపాల్ రావు, డీసీఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీఈ నాగేశ్వరరావు, డీఏఓ తేజోవతి, ఇన్‌చార్జ్ డీడబ్లుఓ శిరీష, డీఎండీసీ ఎస్ రాంపతి పాల్గొన్నారు.

దర్బార్‌కు వినతుల వెల్లువ

సత్వరమే పరిష్కరించాలి : ఐటీడీఏ పీవో



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌కు వినతులు వెల్లువలా వచ్చాయి. ఐటీడీఏ పరిధి మండలాల నుండి గిరిజనులు అనేక సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఐటీడీఏ ఏపీవో భీమ్రావుకు సో మవారం అందజేశారు. మంగపేట మండల కేంద్రానికి చెందిన బద్రు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక పీస గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల తీర్మానాలను పరిశీలించాలని వినతిపత్రం అందజేశారు. మహబూ బాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మైలవరం గ్రామానికి చెందిన బోడో ఏరియా బానోతు ఏరియాలో మంచినీటి పైప్ లైన్ మంజూరు చేయాలని కోరారు ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన తాటి నరసింగరావు మల్లూరు గుట్ట హిమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిధిలో శ్రీ సమ్మక్క సారలమ్మ గుడి దగ్గర మంచినీటి బోరు సౌకర్యం కల్పించాలని, గుడి నిర్మాణం చేపట్టాలని, ఐదు ఎకరాల భూమిని చదును చేయుటకు పోచమ్మ గుడి దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇలా ఆయా మం డలాల నుండి వచ్చిన వినతులను స్వీకరించి ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రాకు అందిం చారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను పీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ రాజకుమార్, ఆర్ ఐటిఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి, పిసా కోఆర్డినేటర్ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంకిత భావంతో సేవలందించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ - ములుగు

వైద్యులు,సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అంకిత భావంతో సేవ లను అందించాలని డీఎంహెచ్ఓ గోపాలరావు తెలిపారు. వెంకటాపూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించి వార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్, సిబ్బందితో సమావేశమై ఆయన మాట్లాడారు. సిబ్బంది సమయపాలన పాటిం చాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అయ్యేటట్టు చూసి, సి-సెక్షన్ రేటును తగ్గించాలని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్‌లో ఓపి , ఈ సంజీవని సేవలు పెరగాలని, ఆరోగ్య శిబిరాలు నిర్వ హించాలని అన్నారు. టీబి కేసుల వివరాలు ఆన్లైన్‌లో చేయడం తదితర కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్(రామప్ప) పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఫార్మసిస్టు, ఆరోగ్య కార్యకర్తలు, ఎన్సిడి స్టాప్ నర్సు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అపరిచితులకు ఆశ్రయం ఇవొద్దు: ఎస్ఐ

నవతెలంగాణ-గోవిందరావుపేట

గుత్తి కోయ గూడెంలలో అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్ అన్నారు. సోమవారం మండలం లోని పందిరిథోన గుత్తి కోయ గుంపును పోలీసు సిబ్బందితో కలిసి సందర్శించి ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైన కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారూ. ఎవరికైనా ఆరోగ్యసమస్యలు ఉంటే ఆస్పత్రిలో చూపించుకోవాలని, ఇతర సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు జగ్గన్నపేట విద్యార్థినిలు



నవతెలంగాణ - ములుగు

ఈనెల 5 నుండి 8 వరకు (అదిలాబాద్ జిల్లా) ఉట్నూర్ ఐటిడిఏ లో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలకు ఆశ్రమ ఉన్నత పాఠశాల జగ్గన్నపేట విద్యార్థినిలు ఎంపికయ్యారు. అండర్ 17 వాలీబాల్ లో ఏ, సంజనా ప్రథమ స్థానంలో, అండర్-14 షాట్ పుట్ జె. ప్రవళిక ప్రథమ స్థానంలో, అండర్-14, 100 మీటర్స్ రన్నింగ్ ఎస్ శాలిని ద్వితీయ స్థానంలో, వాలీబాల్ అండర్-14 ఇ స్వాతి ప్రథమ స్థానంలో, అండర్-14 కోకో కె లక్ష్మీ భవాని ద్వితీయ స్థానంలో, అండర్ 14 ఆర్చరీ ఏం సంజన ద్వితీయ స్థానంలో అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ (పిడి) అజ్మీర రాజు సోమవారం తెలిపారు.



నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-జనగామ

గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జనగామ తహసిల్దార్ కార్యాలయంలో అడవికేశ్వాపూర్ సీపీఎం గ్రామ శాఖ కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ హుస్సేన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ధర్మభిక్షం మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల జోక్యం లేకుండా ఇండ్ల జాబితా ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా పేదలకు ఇండ్ల నిర్మాణంలో సరైన న్యాయం జరగదన్నారు. ఇందిరమ్మ కమిటీల నియామకంపై ఎలాంటి గైడ్‌లెన్స్ లేదన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా కాకుండా అధికారుల ద్వారా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లు ఇప్పిస్తామని అబద్ధపు ప్రచారాలు చేస్తూ డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అధికారులే స్వయంగా గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామంలో పర్యటన చేసి అర్హులను ప్రకటించాలన్నారు. ఒక వేళ ఇందిరమ్మ కమిటీల నియామకం తప్పదు అంటే పార్టీలకు అతీతంగా కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ఉద్యోగ పదవి విరమణ చేసిన వారు, మేధావులను కమిటీలో సభ్యులుగా చేర్చాలన్నారు. ఇండ్ల విషయంలో ఎలాంటి అవకతవకలు జరిగిననా ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ నాయకులు ఉత్కూరీ సారయ్య, నాంపల్లి బన్నీ, దండు ఎల్లయ్య, ఉత్కం అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్ల నరసింహులు విగ్రహావిష్కరణ

హాజరుకానున్న సీపీఐ ఆలిండియా కార్యదర్శి నారాయణ, ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు విగ్రహాన్ని నేడు (మంగళవారం) పాలకుర్తిలో ఆవిష్క రించ నున్నట్లు విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు మాచర్ల సారయ్య తెలిపారు. సోమవారం విగ్రహ ఆవిష్కరణ కమిటీ గౌరవ అధ్యక్షురాలు చింతకింది అరుణతో కలిసి సారయ్య మాట్లాడుతూ నల్ల నరసింహులు వర్ధంతిని పురస్కరించుకొని పాలకుర్తిలో బస్టాండ్ సమీపంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన నల్ల నరసింహులు దోపిడీదారుల విముక్తి నుండి ప్రజలను సంఘటితం చేశాడని తెలిపారు. నల్ల నరసింహులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సిపిఐ ఆలిండియా కార్యదర్శి డాక్టర్ నారాయణ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లతోపాటు సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ప్రజాసంఘాల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం అనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. విగ్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-లింగాలఘనపురం



సర్పంచ్‌ల పెండింగ్ బిల్లు లను వెంటనే రిలీజ్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌లందరూ చలో హైదరాబాద్ పోరుబాట కార్యక్రమాన్ని జూబ్లీ హిల్స్ లోని పెద్దమ్మ గుడి దగ్గర నిర్వహిస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమానికి వెళ్తున్న లింగాలగణపురం మండలంలోని సర్పంచ్‌లను పోలీస్ అధికారులతో ముందస్తు ఆదివారం రాత్రి అరెస్ట్ చేశారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు రిలీజ్ చేయకుండా కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టు మంత్రుల జేబులోకి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ వెళుతుందని, మంత్రుల యొక్క పెండింగ్ బిల్లును చెల్లించుకుని తెలంగాణ గ్రామ అభివృద్ధికి పాటుపడే సర్పంచుల బిల్లులను పెండింగ్‌లో పెట్టడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఖజానా కేవలం కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకుల జేబుల్లోకి, రేవంత్‌రెడ్డి సోదరుల జేబులోకి, అదేవిధంగా ఢిల్లీలోని హైకమాండ్‌కు కప్పం రూపంలో చెల్లిస్తుండడం సిగ్గుచేటన్నారు.

ఈనెల 6 నుండి ఇంటింటి సర్వే

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఈనెల 6న నుండి నిర్వహించబోయే హౌస్ హోల్డ్ సర్వే మండలములోని వివరములు ఈ విధముగా ఉన్నాయని ఎంపీడీవో జలంధర్ రెడ్డి సోమవారం తెలిపారు. మండలములోని మొత్తము గ్రామ పంచాయితీలు 21, మొత్తము ఇండ్ల సంఖ్య 14,813, మొత్తము ఎన్యుమరేటర్ బ్లాక్ లు: 100, నోడల్ అధికారులు- 04 (ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి, తహశిల్దార్ ఎ.అండాలు, ఎంపీవో ఎస్.రఘురామ కృష్ణ , ఎంఈవో పి.విష్ణుమూర్తి) సూపర్‌వైజర్ అధికారులు- 10 (ఎఎస్‌వో హెల్త్ డిపార్టుమెంట్-01, ఎడ్యుకేషన్ ఎన్యుమరేటర్ అధికారులు మొత్తం 100, (పీఎస్-13, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్-41, ఆశా-18, ఎడబ్ల్యూ-11, వీవోఏ-08, ఎఫ్ఎ-06, సీనియర్‌మేట్- 02, కారోబార్ రిజర్వు అధికారులు- 24గా ఉన్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ..

ఆర్థికసాయం అందజేసిన జంగిటి విద్యనాథ్

నవతెలంగాణ-బచ్చన్నపేట:

బచ్చన్నపేట మండలం చిన్న రామచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, గ్రామ యూత్ అధ్యక్షుడు రామగళ్ళ సంతోష్ అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాలిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి అతని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యకురాలు పిన్నింటి కావ్యబాపురెడ్డి, చిన్నరామన్, చెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, మండల యూత్ నాయకుడు ఎద్దు హరీష్, బోయిని కొండస్వామి, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, జ్యోతి భాస్కర్, ఉపాధ్యక్షులు బెజగాం నరేష్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు మనుపటి నర్సింహులు, గ్రామ మహిళా అధ్యక్షురాలు గుల్లపల్లి ఊర్మిళ, జనగామ జిల్లా కళాకారులు కళ్లెం శైలజ, నూనెముంతలా బాపుగౌడ్, కసాల నరసింహచారీ, మంగంపల్లి శ్రీనివాస్, కసాల కరుణాకర్, కంత్రి యాదయ్య, గాదెపాక వెంకటనర్సయ్య, యవల్ల బాలరాజు, గ్రామస్తులు రామగళ్ల ఎల్లయ్య, గాదెపాక లక్ష్మయ్య, కంత్రి మల్లేష్, యవల్ల అంజనకుమార్, తుర్కపల్లి భాను, కంత్రి అనిల్ కళ్లెం నవీన్, చింతల కరుణాకర్, మండల యువజన నాయకులు కళ్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్త కుటుంబానికి రూ.25 వేలు ఆర్థికసాయం

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అన్నారు. మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గోరంతల భాస్కర్ ఇటీవల ఎఔతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి ఆదేశాల మేరకు భాస్కర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశామని తెలిపారు. ఈసందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి, కార్యదర్శి పొన్నాల రవి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ కూస భాస్కర్, తోడుసు మల్లేష్, ముస్కు కేశవ్ రామ్, కొనుకటి ఎల్లయ్య, బాబురావు, భీమయ్య హమద్, దామోదర్, ఐలయ్య, శోభన్ బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి..



కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ సెల్ అని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల పైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు వినతులను సమర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేస్తున్నారన్నారు. ఇదేరకంగా గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతీవారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ సమస్యల పైన ఎవరిని సంప్రదించాలి ఏ చట్టం ప్రకారం తమకు న్యాయం జరుగుతుందో తెలియని ప్రజలకి ప్రతినెలా చివరి వారం జరిగే సివిల్ రైట్స్ డే కార్యక్రమం లో వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించి క్షేత్ర స్థాయిలో వారి సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమగ్ర సర్వే గురించి కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర సర్వే సమర్థవంతంగా జరగాలని స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. ఎన్యూమరేటర్‌లు తప్పకుండా ఎన్యూమరేషన్ బ్లాక్ మ్యాప్‌లను కలిగి ఉండాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి తప్పకుండ స్టిక్కర్ అతికించాలన్నారు. హౌస్ లిస్టింగ్ ప్రకారం సర్వే జరగాలని, ఎలాంటి ఆటంకం కలుగకుండా జిల్లాలో సర్వే పూర్తి కావాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి మాట్లాడుతూ అన్ని మండలాల తహసీల్దార్‌లు వెంటనే వారి మండల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రిపోర్ట్‌ను అందించాలన్నారు. దాదాపు అన్ని కేంద్రాలు ప్రారంభమయ్యాయని, ఇంకా ఎక్కడైనా ప్రారంభం కాకపోతే వెంటనే ఓపెన్ అయ్యేలా చూడాలన్నారు. ప్రతీ సెంటర్ లో ఎంత ధాన్యం వచ్చింది.. ఎంత కొనుగోలు అయ్యింది.. ఆన్‌లైన్‌లో నమోదు చేసారా లేదా అనే వివరాలను, రిజిష్టర్‌లను, కొనుగోలు కేంద్రాలలో ఉండాల్సిన యంత్రాలను, మౌళిక వసతులను చెక్ చేయాలన్నారు. ఈనాటి ప్రజావాణి కార్యక్రమానికి 88 వినతులు రాగా అందులో కొన్నింటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రాగల్ల బుచ్చయ్య అనే వ్యక్తి తన భూమిని వారి కొడుకు లు తీసుకొని వారిని పట్టించుకోవడం లేదని, ఏ ఆధారం లేక ఆర్థికంగా అవస్థలు పడుతున్నామని, తమకు న్యాయం చేయాలని కోరారు. జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామానికి చెందిన చంద్రకళ అనే మహిళ జనగామ బస్‌స్టాండ్‌లో ఇందిరమ్మ మహిళా శక్తి కాంటీన్ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకుంది. చిల్పూర్ మండలం చిల్పూర్ గ్రామానికి చెందిన ఆవుల వెంకటాయ్య అనే వ్యక్తి అన్యాక్రాంతమైన తన భూమిని ఇప్పించమని కోరాడు. రఘునాథ్‌పల్లి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బండి మల్లేశం తనకి వారసత్వ పట్టా మార్పిడి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. జనగామకు చెందిన మల్లయ్య అనే వ్యక్తి సంజయ్ నగర్‌లో ఉన్న బెల్ట్ షాప్ వల్ల తమకు ఇబ్బంది అవుతుందని వెంటనే ఆషాపుని తొలిగించాలని కోరాడు. రఘునాథ్ పల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన చింత విజయ తన భర్త కుమార్ మరణించాడని, వితంతు పెన్షన్ మంజూరు చేసి తన కుటుంబ పోషణకి దారి చూపాలని కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ఆర్డీఓలు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-జఫర్‌గడ్



రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కూనూర్, తీగారం గ్రామాలలో పీఏసీఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో, ప్రజా ప్రతినిధులతో, నాయకులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ఎమ్మెల్యే రైతులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి పంట పండించే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్-1 వడ్లకు రూ.2320, సాధారణ వడ్లకు రూ.2300, సన్న వడ్లకు రూ.500 బోనస్‌గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయలపైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అందుకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల కానున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ బ్యాంకుల్లో అప్పులు తీసుకొచ్చి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. డిసెంబర్ నెలలో మొత్తం 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈకార్యక్రమంలోప్యాక్స్ చైర్మన్ కరుణాకర్ రావు, మార్కెట్ చైర్మన్ లావణ్య, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ భిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ భూక్య సురేష్, ఇల్లందుల బాబు, మాజీ ఉపసర్పంచ్ కలకోట అనిల్, ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ శంకరయ్య, ఏపీఎం రవీందర్, సీసీలు మెరుగు నర్సింగం, సోమయ్య కుమారస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు, వివోలు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండల సమగ్రాభివృద్ధికి సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలు..



చిల్పూర్ మండల మహాసభలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండల సమగ్రాభివృద్ధికి సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలు చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) చిల్పూర్ మండల మూడవ మహాసభ మండల కేంద్రంలోని ఏచూరినగర్ ప్రాంగణంలో జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా, అనంతరం జరిగిన మహాసభకు కామ్రేడ్ పోలు సంపత్, కామ్రేడ్ సాదం శ్రీనివాస్‌లు అధ్యక్షత వహించగా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మోకు కనకారెడ్డి మాట్లాడారు. దేశంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిపోయిందని, ప్రజలపై అధిక ధరల భారాలను మోపుతున్నారన్నారు. ప్రజల మధ్య మత ఉద్రిక్తతలతో రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బిజెపి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక దేశ అప్పులు రూ.160 లక్షల కోట్లకు చేరిందని, లక్షల కోట్ల అప్పులు చేస్తూనే ప్రభుత్వ రంగ సంస్థలైన ఎయిర్ ఇండియా, ఓడరేవులు, ఎల్ఐసి, బొగ్గు గనులు, ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు చేస్తే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుని, మోడీ క్షమాపణలు చెప్పినట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, ఆరు గ్యారెంటీలు ప్రకటించిన అమలులో విఫల మైందన్నారు. చిల్పూర్ మండలంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు అన్ని రకాల పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్లన్నగండి ఎడమ కాలువ పనులను వెంటనే చేపట్టాలని, గౌరవెల్లి వరద కాలువను పూర్తి చేసి కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. డబుల్ రోడ్డు వెంటనే నిర్మించాలన్నారు. మండలంలోని పాడి రైతులకు ప్రతీ 15 నెలలకోసారి క్రమం తప్పకుండా బిల్లు ఇవ్వాలన్నారు. పశువైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మల్లన్న గండిని పర్యాటక కేంద్రంగా గుర్తించి తీర్చిదిద్దాలని, తండాలకు రోడ్డు నిర్మించాలన్నారు. కొత్తగా చిల్పూర్ మండలం ఏర్పడినా నేటికీ మండల కేంద్రంలో పక్కా ప్రభుత్వ భవనాలు ఒక్కటి కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ పోరాటాలు, ప్రజా ఉద్యమాలు మండలంలో విస్తృతంగా చేస్తుందని హెచ్చరించారు. ఈమహా సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య మండల కార్యదర్శి సాదం రమేష్, సాదం శ్రీనివాస్, పోలు సంపత్, సాదం పరమేష్, గద్ద కుమార్, ఆవుల ప్రభాకర్, కన్నబోయిన రవి, సాదం రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయాలి

.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



ఈనెల 12న మండలంలోని రంగరాయి గూడెం గ్రామంలో జరిగే సీపీఐ(ఎం)మండల మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రంగరాయిగూడెం గ్రామంలో శాఖా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ కార్మిక, కర్షక హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు దేవాదుల కాలువల ద్వారా సాగునీరు అందించాలన్నారు. గ్రామాల నుండి మండల కేంద్రానికి వెళ్ళే లింకు బీటీ రోడ్లు వేయాలని, మండలంలో అండర్ డ్రైనేజీని నిర్మించాలని, దోమలు, చెత్తాచెదారం లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని, పట్టణాన్ని మున్సిపాలిటీగా ప్రకటి ంచాలన్నారు. రిజర్వాయర్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్మించాలని, ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణ జరపాలన్నారు. ఇల్లు లేని పేదలకు ఇండ్లను నిర్మించాలని, రేషన్ కార్డులు అందించాలన్నారు. మూడు సంవత్సరాల కాలంలో ఉద్యమ అను భవాలను, రాబోవు మూడు సంవత్సరాలకు భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకొని సీపీఐ(ఎం) పార్టీ మండలంలో పోరాటాలను నిర్వహించబోతుందని తెలిపారు. ఈనెల 12న మండలంలోని రంగ రాయిగూడెం గ్రామంలో నిర్వహించబోయే మండల మహాసభకు అన్ని వర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, పార్టీ సీనియర్ నాయకులు నెలమంచ వెంకటరెడ్డి, పార్టీ శాఖ కార్యదర్శి మునిగే నరసింహులు, నాయకులు మంద ఇలిషన్, జిల్లపల్లి కొమురయ్య, రడపాక యాదగిరి, లింగనబోయిన రాములు, ఎంగిలి పెద్దిరెడ్డి, రడపాక కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి

నవతెలంగాణ-పాలకుర్తి

కార్తిక మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయానికి వచ్చిన భక్తులు అర్చనలు, అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



మహిళా సాధికారత కోసం నిరంతర పోరాటాలు

జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నేదునూరి జ్యోతి

నవతెలంగాణ-జనగామ

మహిళా సాధికారత కోసం నిరంతర పోరాటాలు నిర్వహించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. మహిళా సమాఖ్య జనగామ జిల్లా కౌన్సిల్ సమావేశం సోమవారం జనగామ లోని పార్టీ కార్యాలయంలో పండుగ నిర్మల అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ అసమానతలు, అణిచివేతలు లేని సమాజం కొరకు నిరంతర పోరాటాలు చేయాల్సి ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామిక విలువల ధృక్పథంతో పరిపాలన కొనసాగించినప్పుడు మాత్రమే అణిచివేతలు, అసమానతలు అత్యాచారాలు, అవమానాలు పీడన వివక్ష దోపిడీ లేని సమస సమాజాన్ని నిర్మించుకోవడం నేటి పౌర సమాజం యొక్క ఆవశ్యకత అని అన్నారు. తరతరాలుగా ప్రాంతాల మధ్య, వ్యక్తుల మధ్య విభేదాలను సృష్టిస్తూ అసమానతలను పెంచి పోషించి ఐక్యతకు విఘాతం కలిగించడం వలన ప్రజాస్వామిక పోరాటాలు ప్రతిఘటన పోరాటాలుగా రూపాంతరం చెందడం అనివార్యం అవుతుందని చెప్పారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో మహిళలకు ప్రథమ స్థానం కల్పించినప్పుడే మహిళా సాధికారిక సాధ్యమవుతుందని తెలిపారు. సంఘటితరంగం, అసంఘటిత రంగం కొత్తగా ఏర్పడిన మాల్స్‌లో, డీ మార్ట్, స్పెన్సర్స్ లో తక్కువ వేతనాలు ఇస్తూ ఎక్కువ శ్రమ దోపిడిని కొనసాగిస్తున్న దోపిడి వ్యవస్థపై మహిళా లోకం కన్నెర చేయకముందే పాలకులు కనీస కార్మిక చట్టాల్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సరియైన వేతనాలు, విరామ సమయము, కూర్చోవడానికి కనీస స్టూల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈసమావేశంలో సీనియర్ నాయకురాలు సుగుణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సఖి, మహిళా సంఘం నాయకురాలు గుగులోత్ లీలా, వినోద, విమల, మంజుల, సువర్ణ, ఈరమ్మ, ఆదిలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర

తహసీల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర ఉంటుందని తహసిల్దార్ పి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని గూడూరు, విసునూరు గ్రామాల్లో పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. తేమశాతం 17 మించరాదని, తాలు లేకుండా ఆరబోసిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. మధ్య దళారీలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సొసైటీ ఎండీ సత్యనారాయణరెడ్డి, ఏఈఓలు ముత్తినేని వెంకటేష్, కీర్తి స్నేహ తో పాటు సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



నవతెలంగాణ-పాలకుర్తి

చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని కోరుతూ హైదరాబాద్ పోరుబాట పేరుతో ఆందోళనకు సిద్ధమైన మాజీ సర్పంచ్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ పోరుబాటకు వెళ్లకుండా తెల్లవారుజామునే మాజీ ప్రజాప్రతినిధుల భర్తలను, మాజీ ప్రజా ప్రతినిధులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో బిల్లులు చెల్లించకుండా ప్రశ్నించినందుకే అరెస్టులు చేస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, రైతుబంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ల జరుపుల బాలు నాయక్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావులు ఆరోపించారు. ఈకార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవానాయక్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల నాయకులు దొంతమల్ల గణేష్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి తోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన గాదపాక కనకమ్మ ఇటీవలే మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి సోమల్లయ్య మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈకార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు బాస్కుల ఎల్లమ్మ వైద్యశాఖ రిటైర్డ్ ఉద్యోగి డాక్టర్ గద్దల యాకసోమయ్య, గాదేపాక రామచందర్, ఎడవెల్లి సునీల్ మహాజన్, ఎడవెల్లి వెంకన్న, రెహమాన్, గాదెపాక శ్రీధర్, ఎడవెల్లి రాములు, ఎడవెల్లి మల్లయ్య, ఎడవెల్లి ఉప్పలయ్య, ఎడవెల్లి మధు, దండెంపల్లి మహేందర్, దౌపటీ రవి, యాటల ప్రేమ్‌జిత్, గాదెపాక యాకయ్య, ఎలమకంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా ఎండీ.యాకూబ్ ఎన్నిక



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

సీపీఐ(ఎం) పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శిగా ఎండీ.యాకూబ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . సోమవారం పార్టీ మండల ఐదవ మహాసభలు రెండో రోజు గుర్తూరు గ్రామంలో బొల్లం మమత, మార్క సాంబయ్య, ఉమ్మగాని యాకయ్యల అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం)పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని 11 మందితో నూతన మండల కమిటీ ఏర్పాటయింది. రెండవసారి మండల కార్యదర్శిగా తిరిగి ఎండీ. యాకూబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, సాయిమల్లు, డొనక దుర్గయ్య, ధరావత్ యాకయ్య మార్క సాంబయ్య బోర స్వామి, బొల్లం మమత, జమ్ముల శ్రీను, బంధు నారాయణ, కె.యాకయ్య, వెంకట్‌రెడ్డి, నజీర్, తాళ్ల వెంకటేశ్వర్లు, జయశంకర్, అఫ్జల్‌బీ, స్వరూప, మనమ్మ ఎల్లమ్మ, మమత, సోమలక్ష్మి, శాఖా కార్యదర్శులు పార్టీ ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహార డబ్బులు తక్షణమే చెల్లించాలి

సీపీఐ(ఎం)మండల కార్యదర్శి నంబూరి మధు



నవతెలంగాణ-బయ్యారం:

అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పంట నష్టపరిహారం డబ్బులను తక్షణమే రైతులకు చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నంబూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేశామని అక్టోబర్ నెలలో ప్రకటించినా నేటి వరకు పంట నష్టపోయిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. వ్యవసాయ శాఖామంత్రి దసరా పండుగ రోజు రైతుల ఖాతాలోనే డబ్బులు జమ అయ్యాయని ప్రకటించి, నేటి వరకు కూడా రైతులకు డబ్బులు అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు దాష్టికంగా కనబడుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మండలంలో నష్టపోయిన రైతుల ఖాతాల్లో పంట నష్టపరిహారం డబ్బులు జమయ్యే విధంగా సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డికి సన్మానం..



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన హనుమాండ్ల తిరుపతిరెడ్డిని సోమవారం డివిజన్ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎంసీ చైర్మన్‌గా తిరుపతిరెడ్డి రైతులకు సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం గుర్తించి చైర్మన్ నియమించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మండల యువజన అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్‌యాదవ్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్‌గౌడ్, పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకన్న యాదవ్, తొర్రూరు టౌన్ అధ్యక్షులు బసన బోయిన మహేష్ యాదవ్, దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ నాయకులు వెంకన్న యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అభిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణంలో అర్హులైన పేదలను గుర్తించాలి

గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన పేదలను గుర్తించాలని గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కోరుతూ ఈనెల 6న మండల ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్‌లకు అర్హులైన పేదలతో వినతి పత్రాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి అలువాల వీరయ్య డిమాండ్ సోమవారం మహబూబాబాద్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మండ రాజన్న అధ్యక్షతన సంఘం జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల వీరయ్య మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని, ఇందిరమ్మ కమిటీలు క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేశారని, అర్హులైన పేదలకు గ్రామసభల్లో పేదలను గుర్తించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగా అధికార పార్టీ అడ్డగోలుగా వ్యవహరించవద్దని అర్హులైన పేదలను గ్రామ సభలో ఎంపిక చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి నియోజవర్గానికి 3500 ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం చెపుతుందన్నారు. అక్రమాలకు తావు లేకుండా నిరుపేదలకు న్యాయం జరిగేవిధంగా పేదవాడి సొంతింటి కల నెరవేర్చేలా ప్రభుత్వం, అధికారులు పేదలకు ఇండ్ల సహకారం చేయాలని కోరారు. అనర్హులు, అక్రమాలు బహిర్గతమైన దగ్గర ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ వంగూరు వెంకటేశ్వర్లు ఎండీ.యాకూబ్ బాణాల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడిగా రంజిత్ కుమార్ ఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ (టీపీఎస్‌సీఎఫ్) రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నాగవెల్లి రంజిత్ కుమార్ ఎన్నికయ్యారని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల జాక్ చైర్మన్ మారం జగదీశ్వర్ ప్రకటించారు. టీఎన్‌జీవో భవన్ -నాంపల్లి హైదరాబాద్‌లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందారని ఒక ప్రకటనలో తెలిపారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శిగా పని చేస్తున్నారు. గత 18 ఏళ్లుగా జిల్లా, రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై అనేక పోరాటాలు చేయడం, వారి కుటుంబాలకు అండగా ఉంటున్నారు. వారి పోరాటానికి గుర్తింపుగా జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర నాయకులుగా కూడా గతంలో పని చేశారు. రాష్ట్ర నాయకుడుగా మరోసారి ఎంపిక కావడం పట్ల మహబూబాబాద్ జిల్లా టీఎన్‌జీవో అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, టీజీవోఅధ్యక్షులు ఎండీ రఫీ, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఉప్పరపల్లి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.



పోరాటాల ఫలితంగానే మెస్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

ఎస్ఎఫ్ఐ జిల్లా కో- కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్



నవతెలంగాణ-బయ్యారం:

పోరాటాల ఫలితంగానే సంక్షేమ హాస్టళ్లలో మెస్ అండ్ కాస్మోటిక్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-టకన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్టీ కళాశాల బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మేస్ అండ్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కలెక్టరేట్ ముట్టడిలు, తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, వినతి పత్రాలు అందజేశామన్నారు. ఈసందర్భంగా వసతి గృహం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు బాణోత్ సింహాద్రి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి..





ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లలు పంపిణీ..

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..

నవతెలంగాణ-బయ్యారం:

మత్స్యకారుల అభివద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బయ్యారం పెద్ద చెరువులో మత్స్యశాఖ, మత్స్యకారుల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. సుమారుగా బయ్యారం పెద్ద చెరువులో రెండు లక్షల తొంబై ఏడు వేల చేప పిల్లలను వదిలారు. అనంతరం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన కోరం నాగేశ్వరరావు, భూక్య మంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్ర పటాలకు పూలతో నివాళులర్పించారు. ఈసందర్భంగా కోరం నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కుటుంబాలకు ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుందన్నారు. కోటగడ్డ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ స్థానిక రైతులెవరు దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. మండలంలో వివిధ గ్రామల ప్రజలు అనారోగ్యంతో ప్రవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన 29 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా ఎమ్మెల్యే చేతుల మీదుగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.ఎనిమిది లక్షల తొంబై తొమ్మిది వేల విలువ గల చెక్కులను 29 మంది బాధితులకు అందించారు. అనంతరం చెక్కుల మంజూరుకు కృషి చేసిన సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యదర్శి భూక్యా ప్రవీణ్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ నాయకులు రామునాయక్, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు బొమ్మ కంటి రాంబాబు, మండల కార్యదర్శి బరిగెల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ మోహన్‌జీ, మండల నాయకులు రాసమల్ల నాగేశ్వరావు, చెరుకుపల్లి నరసయ్య, తమ్మిశెట్టి వెంకటపతి, వీరబోయిన సంపత్, పగడాల శ్రీను, షేక్‌బాబా, సుధాకర్, గుంజా వీరస్వామి, మండ నాగరాజు, రాకేష్, చింత వెంకటరమణ, మధుకర్ రాజు, మత్స్యశాఖ జిల్లా అధికారులు, రెవెన్యూశాఖ అధికారులు, మండల పరిషత్ అధికారలు, చేపల చెరువు సొసైటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ

పర్యవేక్షణ కోసం ప్రత్యేకాధికారులు

కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్:

రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి లక్ష్యాలను పూర్తి చేసి సీఎంఆర్ పంపించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ కొనుగోలు కేంద్రాల నిర్వహణ చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులు నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో రైస్ మిల్లర్లు మిల్లులను నిర్వహించాలని, నిర్దేశించిన ప్రకారం బ్యాంకులకు ఒప్పందాలు సమర్పించాలని, సీఎంఆర్ డెల్వరీ అయిన తర్వాత లారీలను వెంటనే పంపాలని, ధాన్యం కొనుగోలు అనంతరం దిగుమతి నివేదికలను వెంటనే సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాలను సకాలంలో మిల్లర్లు పూర్తి చేయాలన్నారు, ఎబీ రిజిష్టర్లు మేయింటెన్ చేయాలని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కేంద్రాలలో అన్ని వసతులు కల్పిస్తూ సన్న రకాలు, దొడ్డు రకాలు, కేంద్రాలలో మ్యాచ్చర్ చూసి ధాన్యం స్వీకరించాలని, రైతుల యొక్క బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, తదితర అంశాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ధాన్యం రవాణా వ్యవస్థలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఏలాంటి సమస్యలు ఏర్పడిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి పరిష్క రించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, గిరిజన కార్పొరేషన్, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని విభాగాలు కలిసి పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అంబరీష్, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, డీఏవో విజయనిర్మల, మండలాల నుండి తహసీల్దార్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభం కాని వరి కోతలు..?



ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాలు సిద్ధం..!

మౌళిక వసతుల కల్పనకు అధికారుల కసరత్తు..

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో వరి కోతలు ప్రారంభం కాలేదు. ఇంకా 15 రోజులలో కోతలు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు రైతుల ద్వారా తెలుస్తుంది. మండలం మొత్తం మీద కేవలం రాంపురం గ్రామంలో ఒక్క రైతు వరి కోత కోశారు. ధాన్యం కొనుగోలుకు తీసుకురాగా, అక్కడ వసతులు అసౌకర్యంగా ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐకేపీ, మ్యాక్స్, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయడానికి తగిన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి మధుసూదనారాజు ఆధ్వర్యంలో మరిపెడ మండలంలో పలు ధాన్యం కొనుగోలు (ఐకేపీ) కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో కావలసిన మౌళిక వసతుల ఏర్పాట్లకు సిద్ధం చేయాలని అధికారులకు దిశ నిర్దేశాన్ని జారి చేశారు.

ఐకేపీ ఆధ్వర్యంలో..

మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లను ఏర్పాట్లు చేశారు. గుండెపుడిలో స్వయంకృషి వీవో ద్వారా, రాంపురంలో ఆశాజ్యోతి, తాళ్ళా ఉకల్‌లో చామంతి వీవో, తండ ధర్మారంలో షిరిడి సాయిబాబా వీవో, వీరారంలో సహజ వీవో, ఎల్లంపేటలో శ్రీగణపతి వీవో ద్వారా ధాన్యం కొనుగోళ్లను చేయటానికి సిద్ధంగా ఉన్నారు.


పీఏసీఎస్ ఆధ్వర్యంలో ..

మరిపెడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సుమారు 10 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను సిద్ధం చేసింది. మరిపెడ, నీలుకుర్తి, అబ్బాయిపాలెం, బురహాన్ పురం, తానంచర్ల, ఆనేపురం, చిలంచర్ల, బిచు రాజుపల్లితోపాటు చిన్న గూడూరు మండలంలోని వీసంపల్లి, చిన్నగూడూరు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లుకు సిద్ధం చేసినట్లు పీఏసీఎస్ కార్యదర్శి జి.నగేష్ తెలిపారు. పురుషోత్తమయగూడెం గ్రామంలో కొనుగోళ్ల కేంద్రం ఏర్పాటు చేయడం లేదని తెలిపారు. ఇటీవల కురిసిన వరదల కారణంగా అక్కడున్న స్థలం రైతులకు అసౌకర్యంగా ఉందని, రైతు సోదరులు అబ్బాయిపాలెం, లేదా బీచురాజు పల్లి, కేంద్రాలకు తీసుకెళ్లాలని సూచించారు.

మ్యాక్స్ ఆధ్వర్యంలో ..

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మ్యాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ శాఖ అధికారులు తెలిపారు.

కింటాకు రూ.500 బోనస్ ఉపయోగించుకోండి...



పీఏసీఎస్ చైర్మన్, చాపల యాదగిరిరెడ్డి

పీఏసీఎస్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ము కొని కింటాకు 500 రూపాయల బోనస్‌ను రైతులు ఉపయోగించుకోవాలని వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ గత సంవత్సరం కూడా పీఏసీఎస్ కొనుగోలు ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో కొన్ని ఏర్పాట్లల్లో ఇబ్బందులు పడిన రైతులు ఈసారి అలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పడుతున్నట్లు ఆయన వివరించారు.

కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు...



ఎపీఎం బి.రాములునాయక్

మండలంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రారంభిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌళిక వసతులను కల్పిస్తున్నట్లు ఐకేపీ ఎపీఎం బానోతు రాములునాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన "నవతెలంగాణ"తో ఆయన మాట్లాడుతూ సెంటర్ వద్ద తాత్కాలిక గుడారాలు ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, తాత్కాలిక టాయిలెట్ కేంద్రం, టెంటు, కుర్చీలు, మ్యాచెస్ పరికరాలు, బస్తాలు, వాచ్‌మెన్ ఉండే విధంగా ఏర్పాట్లను చూస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా అధికారులు వచ్చి పలు కేంద్రాలను సందర్శించడం జరిగిందని ఆయన వివరించారు. కావున రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తప్పనిసరిగా ఉపయోగి ంచుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

25,773 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ..



వ్యవసాయ శాఖ అధికారి, భూక్య వీరాసింగ్

మరిపెడ మండలంలోని ఖరీఫ్ సీజన్‌లో 18,315 ఎకరాలలో 16 వేలమంది రైతులు వరి సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి భూక్య వీరాసింగ్ తెలిపారు. ఈసీజన్‌లో మా అంచనా ప్రకారం సుమారు 25,773 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు.

కావున రైతులు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే దాన్ని అమ్ముకోవాలని, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను రైతులకు వర్తిస్తాయని తెలిపారు.



లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

సాంఘిక, ఆర్థిక సర్వేను సమగ్ర సమాచారం ప్రకారం చేయాలి

నవతెలంగాణ-గార్ల:

త్వరలో ప్రభుత్వం ఎంపిక చేయనున్న ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ పార్టీలకతీతంగా గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు కోరారు. స్థానిక మంగపతిరావు భవనంలో వంగూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ఇండ్ల ఎంపిక కమిటిలో కాంగ్రెస్ ప్రభుత్వం వారి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలను మాత్రమే తీసుకున్నారని దీంతో వారు చెప్పిన వారి పార్టీలకు చెందిన వారికి మాత్రమే ఇండ్లను అందించే అవకాశం ఉందని అందోళన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజల సమక్షంలో గ్రామ సభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. 6 నుండి ప్రారంభం కానున్న సామాజిక, ఆర్థిక సర్వేను సమగ్ర సమాచారం ప్రకారం నిర్వహించాలన్నారు. నేడు ఖమ్మంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గుగులోత్ ధర్మా ప్రథమ వర్ధంతి సభకు పార్టీ శ్రేణులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు గడ్డిపాటి రాజారావు, కందునూరి ఈశ్వర్ లింగం, అంబటి వీరాస్వామి, ఇమ్మడి గోవింద్, మల్లెల నాగమణి, భాగం లోకేశ్వరావు, చింత మౌనిక, చింత బాబు తదితరులున్నారు.

బీఈడీ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

భాషాపండితులకు టెట్ మూడోపేపర్ కేటాయించాలి

పట్టణ కేంద్రంలో నిరసన



నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రలో బీఈడీ అభ్యర్థులు సోమవారం నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఈడీ అభ్యర్థులకు డీఎస్సీలో ఎస్‌జీటీలకు అవకాశం కల్పించాలని కోరుతూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోటాలో ఎస్‌జీటీలకు 20 శాతం మాత్రమే కేటాయించాలని, మిగతా 80 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారానే భర్తీ చేయాలన్నారు. పరీక్షలో బయాలజీ సబ్జెక్ట్ వారికి మాథ్స్ సబ్జెక్ట్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలుగు పండిట్లకు, తెలుగు అభ్యర్థులకు టెట్‌లో మూడో పేపర్ కేటాయించాలని, బీఈడీ అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీఈడీ అభ్యర్థులు రమేష్, అశోక్, సతీష్, జ్యోతి, సరిత,వనిత, స్వాతి, రమ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-మహబూబాబాద్

వచ్చే మార్చి నెలలో జరిగే వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయంలో నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ చేయడం లేదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్‌యాకూబ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. అర్హులైన అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసే ఫామ్- 19 మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఇచ్చినా తీసుకోవడం లేదని ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు. తహసీల్దార్ దరఖాస్తులు తీసుకోవాలని చెప్పినప్పటికి ఆఫ్‌లైన్ ఫామ్స్ తీసుకోవడం లేదని, ఓటర్లను ఆన్‌లైన్ చేసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారని, మేముఆన్‌లైన్ చేయమని బాహటంగా చెపుతున్నారన్నారు. ఇంకా రెండు రోజులే ఓటు నమోదు చేసుకోవడానికి మిగిలి ఉందని, చాలా మంది ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని, ఇప్పటికైనా జిల్లా ఎన్నికల అధికారులు స్పందించి ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్ ఫామ్స్ అన్ని మండలాలలో తహసీల్దార్ కార్యాలయంలో తీసుకుని నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన అధ్యాపకులు, ఉపాధ్యాయులు అందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు..

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో సీఈవో వివేక్ దంపతులు

రూ.40 వేల విరాళం అందజేత



నవతెలంగాణ-కురవి

అయ్యగారిపల్లి గ్రామంలో సోమవారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ దంపతులు పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం కుటుంబసమేతంగా కోలాటంతో నృత్యం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపనకు రూ.40 వేలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల గ్రామ ప్రజలకు ఏ అపద వచ్చినా ప్రజలకు అం డగా ఉంటానని హామీ ఇచ్చారు.డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమానాయక్, కురవి మండల కో-ఆర్డినేటర్ శివవర్మనాయక్, నరసింహులపేట మండల కో-ఆర్డినేటర్ రామ్మూర్తి, చిన్నగూడూరు మండల కో-ఆర్డినేటర్ శంకర్‌నాయక్, రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పచ్చని నిర్లక్ష్యం.. పట్టించుకోని యంత్రాంగం..!



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో తీగ మొక్కలు వీధి దీప స్తంభాలపై అల్లుకుపోయి ప్రమాదకరంగా మారాయి. నియంత్రికలపై కూడా అల్లుకు పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. నియంత్రికలపై పాకడంతో వాటి నుంచి విద్యుత్ సరఫరా జరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. చాలాచోట్ల వీధి దీపాలు వెలుగులు కిందకు ప్రసరించడం లేదు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వెంటనే వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం నవంబర్ 05, 2024

బీఆర్ఎస్ గోరికొత్తపల్లి మండల అధ్యక్షుడిగా హమీద్



నవతెలంగాణ-రేగొండ

బీఆర్ఎస్ గోరికొత్తపల్లి మండల అధ్యక్షులుగా ఎంఏ హమీద్‌ను నియమించినట్లు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, బీ ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి తెలిపారు. సోమవారం మాజీ ఎమ్మె ల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నివాసంలో గోరికొత్తపల్లి మండల నాయకుల తో సమావేశమై మండల నూతన కమిటీ ఎన్నుకొని నియామక పత్రాలను అందించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఎంఏ హమీద్, వర్కింగ్ ప్రెసి డెంట్‌గా కానుగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కాశెట్టి మోహన్ రావు, రేగుల మహేందర్, జూపక దాసు, కున్నూరు సదానందం, ప్రధాన కార్యద ర్శులుగా దండెబోయిన సంతోష్, తిప్పారపు శ్రీనివాస్ జూపాక భాస్కర్, కార్యదర్శులుగా ఒన్నాల శంకర్‌గా మార్క కమలాకర్, కోశాధికారిగా మేకల సాంబయ్య, సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే బీఆర్ఎస్ యూత్ కమిటీ అధ్యక్షుడిగా పకిడే కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు:కొట్టే రమేష్, బాషబోయిన రాకేష్, యాట అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి:బండారి తిరుపతి, కార్యదర్శి గా కర్రె రాకేష్, కోశాధికారిగా అక్కల రాహుల్‌ను నియమించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి, నాయకులు నీలాంబరం, ఐలయ్య, అశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

అడిషనల్ కలెక్టర్ పూజలు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోట గుళ్ళు లో కార్తీక మాసం సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మొదటి సోమవారం ఆమె స్వామి వారికి రుద్రా భిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి నందీశ్వరునికి పూజలు నిర్వహించారు. మహిళలతో కలిసి దీప దానాలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం రద్దీగా మారింది. క్యూలైన్ లో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మిని సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఎంపీడీవో ఎల్ భాస్కర్, పంచాయతి కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, తదితరులు ఉన్నారు.

హోంగార్డుకు క్యాష్ రివార్డు



నవతెలంగాణ-మహదేవపూర్

మహ ముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి రాజయ్య కరీంనగర్ కమిషనర్ లో హోంగార్డుగా పనిచేస్తున్నారు కమిషనరేట్ పర్యటన పరిధిలో సుమారు 350 హోంగార్డులు పనిచేస్తుండగా ఇందులో వారి పనితీరు పట్ల సిపి 15 మంది పురుషులకు ఐదుగురు మహిళలకు క్యాష్ అవార్డు ప్రకటించారు మారుమూల ప్రాంతం నుండి ప్రాంతం నుండి హోంగార్డ్ల సేవ అందిస్తూ వారి పనితీరు పట్ల వారు డ్యూటీ పట్ల రాజయ్య తెలిపారు ఈ సందర్భంగా మా సేవలను గుర్తించి మాకు క్యాష్ అవార్డు ఇవ్వడం పట్ల కమిషనర్ సి పి కి అభినందనలు తెలిపారు

బాధితులకు సెల్‌ఫోన్‌లు అప్పగింత

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన పంది కృష్ణాకర్, చెల్పూర్ గ్రామానికి చెందిన జక్కు శ్రీనివాస్‌కు చెందిన సెల్‌ఫోన్‌లు వేరువేరుగా పో గొట్టుకున్నారు. సోమవారం పోగొట్టకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అప్ప గించినట్లు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. కృష్ణాకర్ టెంట్ హౌస్ పని నిమిత్తం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం సమీపంలో పని చేస్తున్న సమయంలో ఆయన మొబైల్ ఫోనును దొంగిలించారు. గణపురం పోలిస్టేషన్‌లో దర ఖాస్తు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోను గుర్తించి కృష్ణా కర్‌కు అప్పగించారు. చెల్పూర్ గ్రామానికి చెందిన జక్కు శ్రీనివాస్ మేడారం జాతరలో తన మొబైల్ ఫోన్ పొడగోట్టుకోగా సెల్ ఫోన్‌ను గుర్తించి అప్పగించినట్లు తెలిపారు.

నేడు ప్రత్యేక పూజా కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో నేడు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. అందరూ సకాలంలో విచ్చేసి పూజలో పాల్గొనాలని ఆయల ఏఓ మారుతి ప్రకటనలో తెలిపారు.

తపస్ ధర్నాను విజయవంతం చేయాలి

తెలంగాణ ప్రాంత ఉద్యోగుల సంఘం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్,టిపి యుస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ధర్మాగ్రహ దీక్షలో భాగంగా భూపా లపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద నేడు జిల్లా స్థాయి ధర్నా నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని తపస్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శి ములుకల్ల తిరుపతి, పత్తి వెంకట రామిరెడ్డి తెలిపారు. సోమవారం భూపాలపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ధర్నాకు ఆహ్వానించి వారు మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 4డీఎలను ప్రకటించాలని, పీఆర్సీ రిపోర్ట్‌ను తక్షణమే తెప్పించుకుని పీఆర్సీని ప్రకటించాలని కోరారు. అన్ని రకాల పెండింగ్ బిల్ లను తక్షణమే చెల్లించాలని, సీపీఎస్ రద్దు,317జిఓ బాధిత ఉపాధ్యా యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మోరంచ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు : కాంగ్రెస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మోరేంచపల్లి ఎత్తిపోతల పథకానికి తక్షణ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.34.20 లక్షలు మం జూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, పరకాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. అడిగిన వెంటనే రైతు కష్టాలు విన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నిధులు మంజూరి కొరకు ప్రత్యేక కృషికి చేసిన భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తక్షణ మే మరమత్తులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారని అన్నారు.

తప్పులు సవరించి కుల గణన చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కుల గణన ప్రొఫార్మాలో తప్పులను సవరించి సరియైన రీతిలో కుల గణన చేయాలని భీమ్ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు జావాజి తిరుపతి కోరారు. సోమవారం తెలంగాణ నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం సీని యర్ నాయకులు చల్లూరి సమ్మయ్య ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా కుల జనగణన సర్వే నోడల్ అధికారి విజయలక్ష్మి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జవాజి తిరుపతి మా ట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా నేతకానిగా కుల ధృవీకరణ పత్రాలు పొందు తున్నామని, కుల గణన సర్వే సందర్భంగా ఎన్యూమరేటర్స్ మార్గదర్శకాల కొరకు రూపొందించిన సర్వే ఫామ్‌లో షెడ్యూల్డ్ కులాల జాబితా లోని క్రమ సంఖ్య 40 నేతకానికులానికి బదులుగా నేతాని అని అచ్చు తప్పుగా నమోదు చేశారని అన్నారు. తప్పుగా నమోదు అయిన పేరును తొలగించి నేతకాని గా సవరించి సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు గజ్జె రాజ్ కుమార్, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోగుల మదన్ మోహన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుమస భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొతు రాజేష్, జిల్లా అధికార ప్రతినిధి జాడి సరేష్,జిల్లా యూత్ అధ్యక్షులు బొతు రమేష్, భీమ్ సైనికి దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం బిక్షపతి, నేతకాని సంఘం భూపాలపల్లి మండల అధ్యక్షులు దుర్గం సాగర్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తవారు కనబడితే సమాచారం అందించాలి

తాడ్వాయి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ -తాడ్వాయి

కొత్తవారు కనపడితే పోలీసులకు సమాచారం అందిం చాలని, తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. సోమవారం కాటాపూర్ క్రాస్ వద్ద వాహనాలను ఉమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం కొండపర్తి, జలగలంచ గుత్తి కోయగూడాల్లో విస్త తంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వారి పూర్తి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీ కాంత్‌రెడ్డి మాట్లాడుతూ అనుమానితులు కనబడిన, గ్రామాలలో కొత్తవారు వచ్చిన వెంటనే సమాచారం అందించాలని, మావో యిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మావోయిస్టులు కాలం చెల్లిన నిర?యాలతో ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని అన్నారు. సంఘవిద్రోహులకు సహకరిస్తే ఎంతటి వారినైనా చట్టరీత్యా చర్యలు తీసుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువల్ని తుంగలో తొక్కుతున్న బీజేపీ, బీఆర్ఎస్

ఐటీ,పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజాస్వామ్య విలువలను బీజేపీ, బీఆర్ఎస్ తుంగలో తొక్కుతున్నాయని, ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అ న్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్‌లో ము ఖ్యమంత్రి మారుతారన్న బీజేపీ వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని రెండు పార్టీలు జీర్ణించుకోలేక పోతు న్నాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందా అని బీఆర్ఎస్ పార్టీ ఎదురు చూస్తోందని దుయ్యబట్టారు.ఇప్పుడు బీజేపీ అదే బాట పట్టినట్లు స్పష్టం ఔతుందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో బీజేపీ నాయకులు సిద్ధహస్తులని ధ్వజమెత్తారు. బీజేపీ కుట్ర పూరితంగా వివిధ రాష్ట్రాల్లో ప్రభు త్వాలను కూల్చి వేసిందని గుర్తు చేశారు. మహారాష్ట్రలో సైతం బీజేపీ అనుస రించిన మోసపూరిత వైఖరిని ఉపోద్ఘా టించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మరాఠా ఓటర్లు బీజేపీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. సీఎం మారుతారన్న ప్రకటన ద్వారా వెన్నుపోటు రాజకీయాలను సమర్థిస్తామన్న మనోగతాన్ని ఆ పార్టీ నేతలు బైట పెట్టుకున్నారని తెలిపారు. ఇక, రాష్ట్రంలో అధికారం కొల్పోయాక బీఆర్ఎస్ దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయిందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి బీఆర్ఎస్ దివాళా తీసిందన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీ ప్రణా ళికను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. 6 గ్యారంటీలతో పాటు ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని తేల్చి చెప్పారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా జరిగేదేం లేదనీ, రెండు పార్టీల నాయకులు ఇకనైనా కళ్లు తెరవాలని మంత్రి సూచించారు.

తాగునీటి కోసం వానరం తండ్లాట



మండలంలోని తాడ్వాయి మేడారం రోడ్డు లో కామారం రోడ్డు సమీపానగల బోరింగ్ (హ్యాండ్ పంపు) వద్ద వానరం తాగునీటి కోసం తండ్లాడింది. ఈ దృశ్యం నవ తెలంగాణ కెమెరాకు చిక్కగా క్లిక్కుమనిపించింది.

నవతెలంగాణ -తాడ్వాయి

మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జనాభా పెరుగుదలకు అనుగుణంగా మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధా న్యమిస్తూ రోడ్లు, డ్రైనేజీ శానిటేషన్‌లలో ఉద్యోగాల సంఖ్య పెంచి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమ వారం భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో శానిటేషన్ పారిశుద్ధ్య కార్మి కులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లా డుతూ... పారిశుద్ధ్య పనులకు రూ.25 కోట్లు కేటాయించామని అన్నారు. జిల్లా కేంద్రంలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించి, భవన నిర్మాణం చేపడ తామని, వరంగల్ ప్రెస్ క్లబ్ నమూనాతో జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ.35 లక్షలు కేటాయించి భవన నిర్మాణం చేపడతామన్నారు. పారిశుద్ధ్య కార్మి కుల సంఖ్యను పెంచి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూస్తామని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ కిరణ్, ఇతర డాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్శకులకు ఉచితంగా కొవ్వొత్తులు, దీపాలు దేవస్థా నం వారు అందజేశారు.

తల్లిదండ్రులకు తప్పిపోయిన బాలుడి అప్పగింత

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో తప్పిపోయిన బాలుడిని గుర్తించి తిరిగి బాధిత కుటుంబ సభ్యులకు ములుగు పోలీసులు సోమవారం అప్పగించారు. వివరాల్లోకి వెళితే మంగపేట గ్రామానికి చెందిన అట్టం తిరుమల,రాకేష్ దంపతులు జిల్లా కేంద్రంలో కొద్ది కాలంగా అద్దె నివాసం ఉంటున్నారు. వారికి ఒక కుమారుడు,ఒక కూతురు ఉన్నారు. కొన్ని రోజులుగా తమ కూతురికి జ్వరం రావడంతో తల్లి అట్టం తిరుమల కూతురుని ములుగు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్ళింది. అదే క్రమం లో తన కొడుకు హర్షవర్ధన్ కూడా తన తల్లి వెనుకాల వెళ్ళాడు. కానీ తిరుమల గమనించలేదు. ఈక్రమంలో బాలుడు తప్పిపోయాడు. కూతురు చికిత్స అనం తరం ఇంటికి వెళ్లగా కుమారుడు కనపడలేదు. ములుగు జిల్లా కేంద్రంలో బాలు డు అనుమానాస్పదంగా తిరుగుతుండగా కొంతమంది ఆరా తీసినా ఆచూకి తెలియలేదు. బీజేపీ జిల్లా అధ్యక్షులు బలరాం పోలీసులకు తెలపగా ములుగు ఎస్సై వెంకటేశ్వరావు స్పందించి కానిస్టేబుల్ రజనీకాంత్ సహాయంతో విచారణ చేయగా బాధిత తల్లిదండ్రులు అక్కడకు చేరుకోగా అప్పగించారు. పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వరావు తెలిపారు.

రైతులను ఆదుకోవాలి : బీఆర్ఎస్



నవతెలంగాణ - ములుగు

అడవి జంతువుల నుంచి పంటలను కాపాడే చర్యలు చేపట్టి రైతులను ఆదు కోవాలని అటవీశాఖ అధికారులను బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోవింద్ నాయక్, మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ కోరారు. ములుగు రేంజర్ డోలి శంకర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల అధ్యక్షు లు పాలెపు శ్రీనివాస్ సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలోని దేవగిరిపట్నం,పత్తిపల్లి పోట్లపూ ర్, జగ్గన్నపేట, జాకారం పరిసర ప్రాంతాలలో రైతులు పండించిన వరి, మిరప, పత్తి, కూరాగాయలపంటలను అటవీ జంతువుల నుండి కాపాడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పండించిన పంటను చేతికి వచ్చే సమ యానికి అడవి జంతువుల బారినపడి పంట నష్టం వాటిల్లుతోందని తెలిపారు. అటవీ శాఖ అధికారులను అప్రమత్తం చేసి తగు చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి నష్ట పరిహారం అందించాలని కోరారు.

ఈ లైట్లకు ఏమయ్యింది?

చాలా రోజులుగా వెలుగని సెంట్రల్ లైటింగ్ దృష్టి సారించని అధికారులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి కేటీకే-5 ఇంక్లైన్ గనికి పోయే దారిలో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ వెలగక చాలా రోజులు అవుతుంది. కూరగాయల మార్కెట్, జయశంకర్ పార్క్, సుభాష్ కాలనీ, పైలెట్ కాలనీ, మిలీనియం క్వార్టర్స్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఇదే కావడంతో జన సంచారం ఎక్కువగా ఉంటుంది. చీకటి వేళలో విధులకు వెళ్లే కార్మికులకు, బస్టాం డ్ నుండి ఇళ్లకు వెళ్లే పాదచారులకు, పార్కుకు వెళ్లి వచ్చే మహిళలకు, చిన్న పిల్లలకు ఇబ్బందిగా ఉంటుంది. జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో సెం ట్రల్ లైటింగ్ మొరాయించిన నేపథ్యంలో ఇన్ని రోజులు గడుస్తున్నా అధికారులు దృష్టి సారించకపోవడం శోచనీయం. కుక్కలు రోడ్లపై తిరుగుతూ దాడులు చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. అయినా లైట్ల పట్ల పట్టింపు లేకపోవడంతో ప్ర జలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైన ఘటన జరిగితేనా అధికారులు స్పం దిస్తారా ? అని స్థానికులు మండిపడుతున్నారు. వెంటనే మున్సిపాలిటీ అధికా రులు దృష్టి సారించి, లైటింగ్ వ్యవస్థను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ - ములుగు

ములుగు మండల కేంద్రానికి చెందిన పైడిమల్ల రాజేశ్వరి ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని సోమవారం ములుగు మాజీ సర్పంచ్ బండారు హరినాథం, కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి హైమత్ పాషా , బీసీ సెల్ కోశాధికారి ఇమ్మడి రమేష్ ,మాజీ ఎంపీటీసీ లావుడ్య రమేష్,సీనియర్ నాయకులు మావురపు సమ్మిరెడ్డీ, మొండయ్య, దేవిసింగ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటే ప్రజా ప్రభుత్వం: జయరాం రెడ్డి



నవతెలంగాణ-మంగపేట

సంక్షేమ ఫలాలు సకాలంలో అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో ప్రజా ప్రభుత్వంగా నిలిచిపోయిందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జ యరాం రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథ కాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంశెట్టి వైకుంఠం, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, యానయ్య ఆదినారాయణ, మల్లయ్య వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కోతులు, కుక్కల బెడదను పరిష్కరించాలి : సీపీఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణంలో కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించాలని సీపీఐ భూపాలపల్లి మండల కార్యదర్శి కుడుదుల వెంకటేష్ అన్నారు. సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. భూపాలపల్లి పట్టణ ప్రజలను కోతుల కుక్కల బెడద నుండి కాపాడేందుకు జంతు సంరక్షణ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మున్సిపల్ అధికారులకు మొరపె ట్టుకు న్నా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గత నెలలో దసరా పండుగకి మున్సిపల్ పాలకవర్గం రూ.20 లక్షల పైచిలుకు నిధులు వెచ్చించి ఖర్చు చేసిందని, ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

రాజకీయ కక్షతోనే మంత్రిపై అసత్య ఆరోపణలు : కాంగ్రెస్



నవతెలంగాణ-మహదేవపూర్

రాజకీయ కక్షతోనే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కాటారం మండల కేంద్రం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు రాజకీయ స్వలాభం కోసం మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మహిళా దళిత బిడ్డ వైద్య వృత్తిని ఎంచుకొని కష్టపడి చదివి డాక్టర్ అయ్యి మండలంలో వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఆస్పత్రి సమీపంలోనే నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తుందని, ఇప్పటివరకు 76 డెలివరీలు చేసి రెండు సార్లు ఉత్తమ వైద్యురాలిగా అవార్డు అందుకుందన్నారు. సదరు వైద్యురాలిపై రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా శిశువు మరణానికి కారణం వైద్యురాలని ఆరోపించడం తగదన్నారు. మంత్రి శ్రీధర్ బాబు 10 నెలలలోనే మంథని ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. మంథని ప్రాంతంలో బహుజన వాది ముసుగులో నడిరోడ్డు మీద హత్యలు దళితులను కులం పేరుతో దూషించే చరిత్ర బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. మంత్రి శ్రీధర్ బాబుపై బురదజల్లే ప్రయత్నంమానుకోవాలన్నారు. లేదంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ దుకాణంలో చోరీ

నవతెలంగాణ-మంగపేట

మొబైల్ షాపులోలో దొంగలు చొరబడి మూడు సెల్ ఫోన్లు, రూ.10వేల నగదు దోచుకెళ్ళిన సంఘటన ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ సెంటర్లో చోటు చేసుకుంది. బాధితుడు బాస కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సెలవు దినం కావడంతో శనివారం సాయంత్రం తాళాలు వేసి దు కాణంకు తాళం వేశాడు. సోమవారం ఉదయం షాపు వద్దకు వెళ్లి చూడగా తా ళాలు పగలగొట్టి ఉన్నాయి. ఆందోళనతో దుకాణం తెరిచి చూడగా మరమ్మత్తుల కోసం వినియోగదారులు తనకు ఇచ్చిన మూడు ఫోన్లు, షాప్‌లో ఉంచిన పదివేల నగదు కనిపించలేదు. తన మొబైల్ షాపుతో పాటు పక్కనే సలీం పాన్ డబ్బాలో కూడా చొరబడి రూ.1500 నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపాడు. బస్టాండ్ సెంటర్లో దొంగతనం జరగడంతో చుట్టుపక్కల గల దుకాణ యజమానులు ఆందోళన చెందుతున్నారు.

అక్రమ ఇసుక రవాణాకు సిద్ధం...!

జంపన్న వాగుపై రోడ్డు.... స్థానికులకు వ్యతిరేకంగా ఇసుక క్వారీ నిర్వహణ ?

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ములుగు జిల్లా ఏటూరు నాగారం మండ లంలోని కొండాయ్ గ్రామంలో గత ఏడాది భారీ వర దలకు భారీగా జరిగిన ఆస్తి,ప్రాణా నష్టం మ రవకముందే ఆ గ్రామానికి ముంపు వాటిల్లే మరో ఇసుక క్వారీ సిద్ధం కాబోతుంది. వరదలకు బ్రిడ్జి కొ ట్టుకపోయి గ్రామస్తులు నడవడానికి జంపన్న వాగుపై ఐటీడీఏ అధికారులు ఇప్పటి వరకు కనీస రహదారి కూడా ఏర్పాటు చేయలేదు. కానీ కొం డాయి గ్రామానికి కూతవేటు దూరంలో కొంత మం ది రైతులకు చెందిన భూముల్లో ఇసుక తోడటానికి అధికార యంత్రాంగం అనుమతి ఇవ్వడం గమ నార్హం. గతంలో ఒక కాంట్రాక్టర్ ఇదే గ్రామంలో జంపన్నవాగు ఒడ్డు వెంట ఇసుక క్వారీ ఏర్పాటు చేసి రాత్రి పగలు తేడాలేకుండా ఓవర్ లోడ్‌తో ఇ సుక లారీలను బ్రిడ్జి పై నుంచి పంపించడం వల్లనే ఆ బరువుకు బ్రిడ్జికి కుంగిపోయి ఆ తర్వాత వచ్చిన వరదలకు కొట్టుకుపోయిందని గిరిజనులు ఆరోపి స్తున్నారు. ఇసుక క్వారీ వల్లనే వరదలు గ్రామాల్లోకి చొరబడి గ్రామస్తులను భయాబ్రాంతులకు గురిచేసి 8 మంది ప్రాణాలను బలిగొన్న విషయం అధికా రులు అప్పుడే మర్చిపోయారని గ్రామస్తులు ప్రశ్ని స్తున్నారు. మళ్లీ ఎంతమందిని పొట్టనపెట్టు కుంటారని అధికారులు ఇలాంటి ఇసుక క్వారీలకు అనుమతి ఇస్తున్నారో పాలకులు తెలపాలని స్థాని కులు మండిపడుతున్నారు. ఇసుక క్వారీకి అనుమతి పొందిన కాంట్రాక్టర్ జంపన్నవాగుపై రహదారిని ఏర్పాటు చేసి క్వారీని కొనసాగించేందుకు సిద్ధమ య్యాడు. ఒకవైపు మ తుల బాధిత కుటుంబాలు, గ్రామ గిరిజనులు, గిరిజనేతరులు ఇసుక క్వారీ వద్దని గంగోలు పెడుతున్నప్పటికీ పాలకులు ఆ గ్రా మంపై సవతితల్లి ప్రేమ చూపుతున్నారని మం డిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఇసుక క్వారీ నిలిపివేయాలని, గ్రామానికి అండగా ఉండాలని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

హేమాచల ఆలయంను 'జడ్జి' సందర్శన

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసిం హ స్వామిని సోమవారం నల్గొండ జిల్లా సివిల్ కోర్టు జూనియర్ జడ్జి శిరీష దర్శించుకున్నారు. సోమవారం ఆలయానికి వచ్చిన జూనియర్ జడ్జి శిరీష కు ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గర్భగుడిలో జడ్జి శిరీష పేరున ప్రత్యేక అర్చన చేసి స్వామి వారి విశిష్టతను ఆలయ విశేషాలను స్థల పురాణాన్ని వివరించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలను బహూకరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వర్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవి తల చిన్న కూతురు మహాలక్ష్మి కాలేయ సమస్యతో బాధపడుతూ హైదరా బాదులోని రెయిన్బో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. సమాచారం తెలుసుకున్న 1992-93 10వ తరగతి బ్యాచ్ మిత్రుడు రమేష్ స్నేహితులతో కలిసి సేకరించిన రూ.1,20,000 సోమవారం బాధితురాలికి అందజేశారు. పచ్చిక తి రుమలరెడ్డి రూ.40 వేలు అందజేశారు. మహాలక్ష్మి కుటుంబానికి తాము అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. మిత్రులు కారుకూరి నారాయణ, గాదం రమేష్, అప్పం మధునయ్య, చింతల కుమారస్వామి, మాట్ల రవి కట్యూరి రజిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
హనుమకొండ
మంగళవారం | నవంబర్ 5, 2024 | www.navatelangana.com

తైక్వాండో విజేత స్నిగ్ధకు ఎమ్మెల్యే అభినందన

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి స్నిగ్ధ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించిన తైక్వాండో బాలికల యు -68 కేజీల పోటీలో 2వ బహుమతి సాధించింది. సోమవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు స్నిగ్ధను అభినంచారు. స్నిగ్ధకు పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే చేతుల మీదిగా సిల్వర్ మెడల్, ప్రశంసాపత్రం అందించి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం తైక్వాండో పోటీలకు పంపించి, ప్రోత్సహిం చిన తండ్రి తాళ్లపల్లి వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే శాలువాతో సత్కరంచి మరిన్ని పోటీలకు పంపించే విధంగా కషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, జయగిరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ మీడియా జిల్లా కన్వీనర్‌గా దీపక్‌రెడ్డి

నవతెలంగాణ-నయీంనగర్



హన్మకొండ 59 వ డివిజన్ కు చెందినా కేతిడి దీపక్ రెడ్డి ని టిపిసిసి మీడియా,కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ హన్మకొండ జిల్లా కన్వినర్‌గా నియమిస్తూ టిపిసిసి మీడియా, కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ చైర్మన్ సామా రాం మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈ నియామకపు పత్రాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా కేతిడి దీపక్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తుండడంతో నా సేవలు గుర్తించి హన్మకొండ జిల్లా కన్వీనర్ గా నియమించినందుకు, నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ , టిపిసిసి మీడియా, కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ చైర్మన్ సామారాం మోహన్‌రెడ్డి, సెక్రెటరీ గీత అయినాల, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామార్శ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని నీరు కుళ్ళు గ్రామానికి చెందిన మండ రాజే శ్వరి, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అదేగ్రామానికి చెంది న వంగేటి ఎల్లమ్మ మృతి చెందగా విష యం తెలుసుకున్న కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకులు రేవూరి రణదీర్ రెడ్డి మతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మతుల చిత్రపటాలకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రణధీర్ వెంట మండల ఉపాధ్యక్షులు వెన్న పు రెడ్డి నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ పిట్టల రాజేందర్, మాజీ సర్పంచ్ వక్కల కుమార్, గుడి శెట్టి శ్రవణ్, గుడిసెట్టి రాంబాబు, తాటికొండ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని తెలంగాణ బాలి కల గురుకుల పాఠశాల విద్యార్థు లు రాష్ట్రస్థాయి థియేటర్స్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభచాటి ద్వితీయస్థానంలో నిలిచా రని పాఠశాల ప్రిన్సిపాల్ మమత తెలిపారు. ఈనెల 2న హైదారాబాద్‌లో నిర్వహించిన సీసీ ఆర్‌టి మాదాపూర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు ద్వితీయస్థానంతోపాటు మూడు వేల నగదు పారితోషికం పొందారన్నారు. మండల, జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమస్థానంలో నిలువడంతోపాటు రాష్ట్రస్థాయిలో ప్రతిభచాటా రన్నారు. ప్రతిభచాటిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించి ప్రశంసించారు.

కాశి విశ్వేశ్వరాలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని కాశీవిశ్వేశ్వర ఆలయంలో సోమవారం కాంగ్రెస్ 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ - కొండ మురళీధర్‌రావు దంపతుల పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రాష్టంలోని దేవాలయాలను కాపాడుతున్న కొండ దంపతులు ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేసినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో 19,20వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, కుసుమ సతీష్,జంగం ప్రభాకర్, పల్లకొండ రాజమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కిషోర్, రమేష్, మల్లేశం, ఈఓ వెంకట్ రాజాం, అర్చకులు రజిని కుమార్, మోహన్, దీపక్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో కుమ్ములాట

నవతెలంగాణ-నెక్కొండ

ఆ ఇద్దరి నడుమ తెచ్చిన కాసుల పంచాయతీ కాస్తా కుమ్ములాటకు దారితీసింది. ఫిర్యాదు దారుడిచ్చే కాసుల కోసం ఇద్దరి నడుమకయ్యం తెచ్చిపెట్టి పోలీస్‌స్టేషన్‌లోనే పొట్టుపొట్టుగా కొట్టుకున్న సంఘటన నెక్కొండలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజల సమస్య పంచాయతీలను పరిష్కరించే వేదికే ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు తన్నుకునే వేదికగా నిలిచింది. ఓ ఫిర్యాదుదారుడు తన సమస్యను పరిష్కరించాలని కొరుతూ పోలీస్‌స్టేషన్ మెట్లెక్కితే ఆ వ్యక్తినుండి అందకున్న లంచం ఇద్దరి నడుమ తలెత్తిన వివాదం కాస్తా తన్నుకునే పరిస్థితి తలెత్తింది. ఆ ఫిర్యాదుదారుడిచ్చిన వేయి రూపాయలు కాస్తా ఇద్దరి మధ్య చిచ్చును రగిల్చింది. నిఘానీడలో ఉన్నామనే గుర్తెరిగే వ్యక్తులే ఆ సీసీ కెమెరాల ముందు పిగుగుద్దులతో తన్నుకున్నారాంటూ ప్రజల ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఎస్సై సెలవుల్లో ఉన్న సందర్భంలో చోటుచేసుకున్నట్లు సమాచారం. రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఇలా లంచం కోసం కొట్టుకోవడమేంటని ప్రజలు విస్మయం చెందుతున్నారు.

పెండింగ్ ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి పెడతా

పదోన్నతులు, సమస్యలు పరిష్కరించి ఓట్లగుతున్నాం

ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ



ఏళ్ల కాలంగా అపరిశ్కృతంగా పెండింగ్‌లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ ను సాధించితీరుతామని, ఉపాధ్యాయ, ఉద్యోగ, అధ్యాపకరంగ సమస్య లను పరిష్కరించే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఓట్లగుతున్నామని వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి నియోజకర్గ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నెక్కొండలో పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వంతో కలిసి విలేకరుల సమావేశంలో శ్రీపాల్‌రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వంలో విద్యా, ఉద్యోగ రంగాలకై 30 శాతం పిఆర్‌సీ కోసం కొట్లాడి సాధించుకున్నామని, సవాల్ చేసి పండిట్, పిఈటీ పోస్టులకు పదోన్నతులు కలిపించామన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌లో ఎంఈఓ, జెఎల్, డైట్ లెక్చరర్, డిప్యూటీ ఈవో సర్వీసులను వచ్చే వేసవి సెలవుల్లో జీఓ ఇప్పిస్తామన్నారు. సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేయిస్తామన్నారు. దేశంలో అత్యధిక గురుకులాలున్న తెలంగాణ రాష్ట్రంలో మౌళిక సదుపాయాలు గత ప్రభుత్వం కల్పించలేకపోయిందని, ఈ ప్రభుత్వంలో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గురుకులపాఠశాలల టైంటేబుల్ మార్పించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తీర్చుతామన్నారు. పూర్తి నగదు రహిత హెల్త్ స్కీం ఎ యిడెడ్, గురుకులం, ఆదర్శ పాఠశాలలకు వర్తించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకె ళతామన్నారు. ఆనాటిరోజుల్లో ఉపాధ్యాయులు బదిలీల కోసం రాజకీయ నాయకుల సిఫార సు ఉండేవని, అందుకు భిన్నంగా పిఆర్‌టియు కౌన్సిలింగ్ విధానంతో బదిలీల ను సాధ్యం చేసిందన్నారు. ఆంగ్లం, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు, 40 జీవో ద్వారా ప్రాధానోపాధ్యాయులకు అధికారులు కల్పించే బాధ్యత తీసుకుందన్నారు.

సీపీఎస్ రద్దు విషయంలో, ఐటీ స్లాబ్స్ విషయంలో శాస్త్రీయత లేకుండా కేంద్రం మొండి వైఖరి పదర్శించడంతో ఉద్యోగుల ఒకటి రెండు నెలల వేతనం ఐటికే వెలుతుందన్నారు. రాజకీయ పక్షాల అభ్యర్థి కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల గొంతుకగా పనిచేసే అభ్యర్థిని ఎన్నుకోవాలని కోరారు. సమావేశంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌గఫార్, పిఆర్‌టియు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాలోతు ప్రతాప్‌సింగ్, కర్ర యాకుబ్‌రెడ్డి, సొమవరపు యుగేందర్, రాపోలు యాకయ్య, టి.రవీంద్రనాథ్,గురిజాల శ్రీధర్‌రెడ్డి, శ్రీనాథ్, సుధాకర్‌రెడ్డి, అయిలయ్య, ఈర్యనాయక్, బిక్షపతి, రామకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేసే వరకు పోరాడుతామని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ అన్నారు. సోమవారం శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో జరిగిన ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి నరేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చదువు ఏలా సాగుతాయని ప్రశ్నించారు. గతంలో ఫీజు బకాయిలపై ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలకు నేడు అనుసరిస్తున్న విధానాలకు ఎటువంటి పొంతన లేదన్నారు. విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దిడ్డి పార్థ సారథి, ల్యాదల్లా శరత్, నాయకులు అభిరామ్, రాకేష్, శ్రీధర్, శివకుమార్, సంతోష్, రాజు, ఖలీల్, ప్రభాస్, సోను, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

పర్వతగిరి : మండలం లోని చింతనెక్కొండ కు చెందిన దబ్బేట ఎల్లయ్య ఆదివారం రాత్రి మరణించగా సోమవారం నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి స్థానికులతో కలిసి ఆర్థిక సహాయం అందించారు.

వ్యక్తి పై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

జాతీయ రహదారి 163పై నిర్లక్ష్యంగా లారీ అపి ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు ఆయన సంఘటన ఆత్మకూరులో చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా పినపాక చెందిన చెందిన సాయికిరణ్ ఆదివారం రాత్రి కారులో హైదరాబాద్ వెళ్లే క్రమంలో ఆత్మకూరు మండలంలోని గుడెప్ప హడ్ జంక్షన్ వద్ద జాతీయ రహదారి రోడ్డుపై నిర్లక్ష్యంగా నిలిపి ఉన్న లారీని కారు ఢీ కొట్టడంతో కారు ధ్వంసమైంది. జాతీయ రహదారిపై నిర్లక్ష్యంగా లారీ నిలిపి ప్రమాదానికి కారణమైన ముక్కముల రామకృష్ణ గౌడ్‌పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని సాయికిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆ సంతోష్ కుమార్ తెలిపారు.

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పాటు రేషన్‌కార్డులు, మంజూరు చేస్తే సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందుతాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని చెన్నారంలో ఏపేస్ బాపిస్ట్ ఆధ్వర్యంలో ప్రగతి సేవా సమితి వారి సహకారంతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు ఈ వాటర్ ప్లాంట్‌కు తన సొంతనిధులతో బోర్ వేయిస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానన్నారు. ప్రభుత్వం తరఫున వచ్చే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ కట్టిస్తామన్న మాట నెరవేర్చకుండా ఇష్టా రాజ్యాంగ చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అవినీతికి పాల్పడిందన్నారు.

ప్రజా పాలనలో అందరికీ మేలు జరుగుతుందన్నారు. బాపిస్ట్ చర్చ్ కి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. అనంతరం ఇటీవల గ్రామంలో వివిధ కారణాలతో ఒకేరోజు ముగ్గురు మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయా కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న, స్థానిక కాంగ్రెస్ నాయకులు సతీష్, బర్ల బాబు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేడు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికలు

ఎన్నికల అధికారి ఎం.వేలాద్రి



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఎన్నికలు నేడు (మంగళవారం నవంబర్ 5న) జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గల డీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరుగునని ఎన్నికల అధికారి ఎం. వేలాద్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలలో ప్రెసిడెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్-01, వైస్ ప్రెసిడెంట్-2, వైస్ ప్రెసిడెంట్-03(ఉమెన్), కార్యదర్శి, జాయింట్ సెక్రెటరీ 1, 2, 3, కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, పబ్లిసిటీ సెక్రెటరీ, ఆఫీస్ సెక్రటరీ, కల్చరల్ సెక్రెటరీ, స్పోర్ట్స్ అండ్ గేమ్ సెక్రెటరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ 1, 2, 3, 4 పోస్టులకు ఎన్నికలు నిర్వహించబడునని ఎన్నికలలో పాల్గొనే వారు నామినేషన్ ఫీజుగా రూ.5000 రుసుం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈఎన్నికలు ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడతాయని, ఒకవేళ పోటీగా ఉన్నట్లయితే సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎలక్షన్ నిర్వహించి ఆ తదుపరి ఓట్ల కౌంటింగ్, తర్వాత ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తారని ఆయన తెలిపారు. కావున మహబూబాబాద్ జిల్లాలోని గెజిటెడ్ ఉద్యోగులందరూ ఈ ఎన్నికలలో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు.

కుల గణనలో మాతృభాష గోర్ బోలి అని రాయించుకోవాలి

గిరిజన మండల సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధరావత్ జైసింగ్ నాయక్



నవతెలంగాణ- తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన లో గిరిజనులంతా తమ మాతృభాష అయిన గోర్ బోలి అని రాయించుకోవాలని మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధారావత్ జైసింగ్‌నాయక్ అన్నారు. ఈసందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్టంలో ఈనెల 6 నుండి కులగణన చేస్తుందని, అందులో భాగంగా రాష్టంలో ఉన్న లంబాడి సోదరులు తండాలలో ప్రభుత్వ అధికారులు మన ఇంటికి వచ్చే సమయంలో లంబాడి మాతృభాష దగ్గర గోర్ బోలి అని రాయించుకోవాలని అప్పుడే మన భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని కోరారు. దేశంలో గోర్ బంజారా సోదరులు అందరు కలసి పోరాటం చేస్తున్నామని, మాతృభాష గోర్ బోలి అని కులగణనలో రాస్తే గోర్ బోలిని 8వ షెడ్యూల్‌లో చేర్చడానికి సులువుగా అవుతుందన్నారు. తండాలలో కుల గణన చేయడానికి వెళ్లే ప్రభుత్వ అధికారులు కులం కాలమ్‌లో ఎస్టీ లంబాడి అని, మాతృభాష గోర్ బోలి అని రాసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల గిరిజన సమన్వయ కమిటీ ఉపాధ్యక్షులు కాలు నాయక్, జాటోత్ టీకు నాయక్, మండల గిరిజన సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి స్వామినాయక్, కార్యదర్శులు ధరావత్ బాలు నాయక్, జాటోత్ సురేష్ నాయక్, జాటోత్ విజయ్ కుమార్, గుగులోత్ రమేష్, భూక్యా అరుణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్



నవతెలంగాణ- కురవి

హాస్టల్ విద్యార్థులకు మెరుగైన ఆహార సదుపాయాల కోసం డైట్ చార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మహబూబాబాద్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్ అన్నారు. కురవి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు దళితుల, బడుగు, బలహీన వర్గాల గురించి ఆలోచించ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లోనే హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు డైట్ చార్జీలు,పెంచి న్యాయం చేసిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఎన్నో మంచిపనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

మండలంలో మాల మహానాడు పాదయాత్ర



నవతెలంగాణ-గూడూరు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన మాల మహానాడు పాదయాత్ర రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గూడూరు మండలంలో రెండవరోజు సోమవారం కొనసాగింది. ఈసందర్భంగా మర్రిమిట్ట గ్రామానికి చేరుకున్న రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్‌కు గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం అన్నదమ్ముల్లా కలిసి ఉండే మాలల, మాదిగల మధ్య చిచ్చు పెట్టిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలను వర్గీకరించవదన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈపాదయాత్రలో బెజ్జంరమేష్, చీదురు వెంకన్న, సదువాల వీరాస్వామి, చీదురు హరీష్, దార రఘు గుమ్మడి సుధాకర్, గండమల్ల సంజీవ, గండమల్ల చిట్టిబాబు, సదయ్య కాగిత సంజీవ,నాగెల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీలో.. ఎనిమిది మంది ఉద్యోగాలకు ఎంపిక

నవతెలంగాణ-మహబూబాబాద్

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో ఎనిమిది మందికి ఉద్యోగాలు లభించినట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత తెలిపారు. సోమవారం జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మహబూబాబాద్ నందు ఖాళీగా ఉన్న బిజినెస్ డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయుటకు జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో హాజరైన 32 మంది అభ్యర్థులకు బ్రాంచ్ మేనేజర్ శరత్ కుమార్ ఇంటర్వ్యూ నిర్వహించగా 8 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ -మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మరిపెడ తహసిల్దార్ డి.సైదులు, ఎంపీడీవో పి. విజయలు అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో త్వరలో చేపట్టబోయే సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ సర్వే గురించి గౌరవ కలెక్టర్, ఎన్యుమరేటర్స్ అయిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సర్వే గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను అందరూ పాటించాలని శిక్షణ ద్వారా వివరించారు. అందులో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల ద్వారా సమాచారం అందించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.నరేష్‌రెడ్డి, మండల విద్యాధికారి అనితతాదేవి, మండల పంచాయతీ విస్తరణ అధికారి ధరావత్ సోమ్లా నాయక్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.



విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు జీవ శాస్త్ర ఉపాధ్యాయులు శోభా భిక్షపతి సహకారంతో రూ.10 వేల విలువైన టై బెల్టులను లయన్స్‌క్లబ్ ఆఫ్ కనకదుర్గ హన్మకొండ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో రాణించాలని, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండేటి ప్రభాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ అధ్యక్షులు ఉమాదేవి, అడ్మినిస్ట్రేటర్ సులోచన, కోశాధికారి శోభ భిక్షపతి, సభ్యులు ఎలిషా, ఉపాధ్యాయులు ప్రేమలత, ఎల్లాగౌడ్, శ్రీధర్‌రెడ్డి, సంజయ్‌కుమార్, రాజు, సునీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఎంచుకున్న లక్ష్యం వైపు పయనించాలి



అడిషనల్ ఎస్పీ చెన్నయ్య

ఎస్‌జీఎఫ్ 68వ బాస్కెట్ బాల్ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్జీఎఫ్ బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు అధ్యక్షత వహించగా బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాద్ ఎఎస్పీ చెన్నయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాస్కెట్ బాల్ క్రీడల్లో బాల్ ఏ విధంగా అయితే గోల్ వైపు కాన్సన్‌ట్రేషన్ చేస్తారో అదే విధంగా మీరు ఎంచుకున్న లక్ష్యం వైపు కూడా నిబద్ధతతో గోల్ ఎంచుకొని మీ ప్రాంతానికి, మీ తల్లిదండ్రులకు, మీ కుటుంబానికి మంచి లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం సాధించేవరకు విశ్రమించొద్దని విద్యార్థులకు సూచించారు అంతేకాకుండా ఓటమి చెందిన విద్యార్థులు ఉత్సాహంతులుగా ఉండి గెలువు వైపు పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఫైనల్ మ్యాచ్‌లు కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి క్రీడాకాలను పరిచయం చేసుకొని అభినందించారు. బాలికల విభాగంలో సెమీఫైనల్ మ్యాచ్ ఖమ్మం జిల్లా జట్టుపై రంగారెడ్డి జిల్లా 15-23 స్కోర్ తో విజయం సాధించింది, అదేవిధంగా నిజాంబాద్ జట్టుపై హైదరాబాదు 22-25 విజయం సాధించింది. బాలుర విభాగంలో సెమీఫైనల్ మ్యాచ్ ఖమ్మం జిల్లా జట్టుపై రంగారెడ్డి జిల్లా 21- 35 విజయం సాధించింది. అదేవిధంగా నిజామాబాద్ జట్టుపై హైదరాబాద్ జట్టు 21-23 విజయం సాధించింది. అనంతరం ఫైనల్‌కు బాలిక విభాగంలో రంగారెడ్డి వర్సెస్ హైదరాబాద్ జట్లు చేరుకున్నాయి. అదేవిధంగా బాలుర విభాగంలో ఫైనల్స్‌కు రంగారెడ్డి వర్సెస్ హైదరాబాద్ జట్లు చేరుకున్నాయి కాగా మూడో స్థానం సంయుక్తంగా ఇవ్వడం ఈక్వల్‌గా, నిజామాబాద్ వర్సెస్ ఖమ్మం, ఖమ్మం వర్సెస్ నిజామాబాద్ బాలుర బాలిక విభాగంలో పోటీ పడ్డాయి. కాగా ఫైనల్స్ మ్యాచ్ బాలుర విభాగంలో హైదరాబాద్ జట్టుపై రంగారెడ్డి జట్టు 18-8 స్కోర్ తో విజయం సాధించింది. బాలికల విభాగంలో,19-6తో విజయం సాధించింది. బాలికల విభాగంలో ఫైనల్స్ మ్యాచ్‌లో రంగారెడ్డి వర్సెస్ హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. బాలుర విభాగంలో రంగారెడ్డి వర్సెస్ హైదరాబాద్ జట్లు ఫైనల్‌లో తలపడ్డాయి. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, సీఐ సర్వయ్య, హెచ్ఎం రాజు, కల్వల హెచ్ఎం బండారు నరేందర్, డీవైఎస్‌వో జ్యోతి, అల్లం నాగేశ్వరావు, రావుల మురళీ, ఆర్గనైజ్ సెక్రెటరీ, పీడీ కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, సింగారపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటాలి..

జిల్లా మహిళా కన్వీనర్ గుగులోతు పార్వతీనాయక్

నవతెలంగాణ- మరిపెడ

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో మన పార్టీ సత్తా ఏంటో చూపెట్టాలని బీఎస్పీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ గూగులోత్ పార్వతీనాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు భాషిపంగు మహేందర్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జ్‌లు ఎల్.విజయ్‌కాంత్, తేజావత్ అభినాయక్‌లతో కలిసి పార్వతీనాయక్ పాల్గొని మాట్లాడుతూ అన్ని గ్రామ తండాల్లో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, అందుకోసం ప్రతి ఒక్క లీడర్ ప్రతిరోజు పని చేయాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్‌లు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్య మన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు కోసం ప్రతి నాయకుడు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు



తగరం నాగన్న, జిల్లా సీనియర్ నాయకులు ఐతం ఉపేందర్, డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బందెల కిరణ్ కుమార్, నియోజకవర్గ కార్యదర్శి కమలాకర్, వివిధ మండల నాయకులు బసు, ప్రవీణ్, మనోజ్, నితిన్, పరశారాములు తదితరులు పాల్గొన్నారు.

ఐదునెలల వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు గత ఐదు నెలలుగా వేతనాలు అందక అనేక అవస్థలు పడుతున్నారని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్‌రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పిస్తూ ఆరోగ్యంగా ఉంచుతూ ఉద్యోగాలు చేస్తూ అర్ధాకలితో జీవిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా 1వతేదీన వేతనాలు ఇస్తున్నామని గొప్పగా చెబుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి ఎందుకీ ఇవ్వడం లేదన్నారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఎందుకు అమలు చేయరన్నారు. ఒకే రకమైన పని చేసే మున్సిపల్ కార్మికులకు ఒక రకమైన వేతనం, గ్రామపంచాయతీ కార్మికుల మరో రకమైన వేతనం ఎందుకు ఈ వ్యత్యాసమని ప్రశ్నించారు .ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే అందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

గ్రామ దీపికల సమస్యలు పరిష్కరించాలి

ఎపీఎంకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-గార్ల:

గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వివో ల సంఘం జిల్లా కార్యదర్శి చింత మౌనికలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామ దీపికల సమస్యలపై ఎపీఎం నరేందర్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. వివో లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నెలనెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు అనిత, చంద్రకళ, నాయకులు టి.రమా, సురేష్, అరుణ, ఉమ, స్వర్ణలత, సునీత, లత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గడ్డిమందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవంగర:



తాగుడుకు బానిసై ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో సోమ వారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఉడుత యాకయ్య (60) వృత్తిరీత్యా గొర్రెల పెంపకంతో జీవనం సాగించేవారు. గత కొంతకాలంగా తాగుడుకు బానిసయ్యాడు. మద్యం మత్తులో ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డిమందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న యాకయ్యను చూసి స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వైద్యం నిమిత్తం తొర్రూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మృతుడికి భార్య ఐలమ్మ ఇద్దరు కూతుర్లు, కొడుకు లస్‌కుమార్‌లు ఉన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

నవతెలంగాణ-బయ్యారం:

అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమించాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ నాయకులు పిలుపునిచ్చారు. పేదల రాజ్యం కోసం సాగిన మహత్తర విప్లవ పోరాటంలో అమరత్వం పొందిన అమర వీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపాలపై తుడుం రామయ్య, ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య పూజల లచ్చయలు జెండాలు ఎగురవేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యంలు మాట్లాడుతూ భూమి కావాలని, పని కావాలని ఈ దేశంలో సమ సమాజం ఏర్పడాలని లక్ష్యంతో భారతదేశంలో సాగిన విప్లవ పోరాటంలో వందల వేలాది మంది భరతమాత వీరపుత్రులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారన్నారు. వారి ఆశయ సాధనకై నూతన ప్రజాస్వామ్య విప్లవం ముందుకు తీసుకపోవడానికి ప్రతిఒక్కరూ ప్రతిన బునాలని పిలుపునిచ్చారు. ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను గాలికి వదిలి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై సమరశీల పోరాటాలకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు బత్తుల ధనంజయ, గుర్రం పూర్ణ, జల్లి వెంకన్న, ఎస్‌కే జానీ, ప్రభాకర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, మేకపోతుల శ్రీను, గణేష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- పెద్దవంగర:

అమరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దామని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల వీరన్న పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో అమరవీరుల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు యశోద, యాకూబ్, సబ్ డివిజన్ నాయకులు ధరావత్ దేవ, జ్యోతి, దుర్గారావు, గంట రాజు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలి

సీపీఐఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి లింగంపల్లి వీరన్న

నవతెలంగాణ- తొర్రూరు

తొర్రూరు డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొనుగోళ్లు చేపట్టాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి మందంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. ఈమేరకు తొర్రూరులో ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించి కొనుగోలు నామమాత్రంగా జరుపుతున్నారరన్నారు. ప్రభుత్వం క్వింటాకు రూ.500 పంట బోనస్‌కు ఇచ్చిన హామీని అమలు జరపాలని అయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు కనీసం మంచినీటి సౌకర్యం, నీడ తదితర కనీస అవసరాలను తీర్చాలన్నారు. ధాన్యం తీసుకొచ్చిన పంటలో తాలు పేరుతో, తేమ పేరుతో కాలయాపన చేయకుండా కాంటాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సరిపడా గన్నీ సంచులను అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని ప్రభుత్వ ఖర్చులతో తరలించాలని, వర్షాలు పడి ధాన్యం తడిస్తే ప్రభుత్వం బాధ్యత తీసుకొవాలని, ప్రభుత్వం కాంటాలు పూర్తయిన రైతులకు వారం రోజులలో డబ్బులు చెల్లించాలని, తేమతో సంబంధం లేకుండా కొనుగోళ్లు జరపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆయన విమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి మారకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ నేత వెంకట్‌రెడ్డికి మాతృవియోగం

నివాళులర్పించిన రెడ్డి సంఘం ప్రతినిధులు



నవతెలంగాణ- మరిపెడ

మున్సిపల్ కేంద్రంలోని 13వార్డు కు చెందిన వెంకటరెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ సోమవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతిక కాయానికి రెడ్డి సంఘం ప్రతినిధులు ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వెర్మరెడ్డి నర్సిరెడ్డి, గంట్ల సుధాకర్ రెడ్డి, కుడితి వెంకట్‌రెడ్డి, ముదిరెడ్డి సరేష్ రెడ్డి, ముదిరెడ్డి రవీందర్ రెడ్డి, వెల్మారెడ్డి రమేష్ రెడ్డి, ముది రెడ్డి భిక్షంరెడ్డి, గంట్ల రాంరెడ్డి, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గంధసిరి చొక్కం తదితరులు పాల్గొని నివాళులర్పించి వెంకట్‌రెడ్డిని పరామర్శించారు.

కులగణన సర్వేపై శిక్షణ



నవతెలంగాణ-కురవి

మండలములోని గుండ్రాతిమడుగు రైతువేదికలో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ, కుల సర్వేపై శిక్షణ కురవి, సిరోల్ ఎనిమినేటర్లకు సోమవారం నిర్వహించినట్లు ఎంపీడీవో కె.వీరబాబు తెలిపారు. ఈనెల 6 నుండి ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో కురవి తహసీల్దార్ సునీల్‌రెడ్డి, సిరోల్ తహసీల్దార్ శారద రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐలో చేరికలు



నవతెలంగాణ- ఇనుగుర్తి

స్థానిక మండల కేంద్రానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బండారి వెంకన్న సోమ వారం ఎంసీపీఐలో చేరారు. ఈసం దర్భంగా ఎంసీపీఐ కేసముద్రం మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండలంలోని కోమటిపల్లిలో ధారావత్ వీరుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇనుగుర్తి మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు బండారి వెంకన్న, ధరావత్ వీరు కృషి చేయాలని సూచించారు. పేద బడుగు, బలహీన, వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్న ఎంసీపీఐ ఆశయాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామ పంచాయతీ సర్వన్ తండాకు చెందిన బానోత్ రామారావు (32) అనే యువకుడు పురుగుల మందు సేవించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద సంఘటన సోమవారం జరిగింది. ఎస్సై జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రామారావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా వారిని పట్టించుకోకుండా మద్యానికి బానిస కాగా మృతుని భార్య ఇంటి నుండి పుట్టింటికి వెళ్ళగా, ఇంటి వద్ద ఉంటూ మద్యం తాగుతూ జీవితం పై విరక్తి చెంది గత నెల 31వ తేదీన పురుగుల మందు సేవించగా వెంటనే గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు చెప్పారు. మృతుడి తండ్రి బానోతు కస్నా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.